వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 27, డిసెంబర్ 2025 16 పేజీలు




# శిలలపై ప్రతిబింబిస్తున్న.. ఆదివాసి సంస్కృతి

## 930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం



- కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహాజాతర నిర్వహణ
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..
- ప్రపంచ చరిత్రలోనే మేడారం అభివృద్ధి పనులు ఒక మైలురాయన్న మంత్రి సీతక్క

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త

ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు.

2 లో..



16 లో..

# సాకారమవుతున్న పేదల కలలు

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నిరుపేద లకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పంతోప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా జిల్లా లో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇళ్ల ను వేగవంతం గా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రత్యేక శ్రద్ధ వహించడం తో నేడు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణం లో వివిద దశల్లో సాగుతున్నాయి. మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేస్తూ రాష్ట్ర స్థాయి లో జిల్లాను ప్రధమ స్థానం లో నిలబడేందుకు చేసిన కృషి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా షేక్ మాటల్లోనే....ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇళ్ల కల నెరవేర్చడం కోసం పక్క కార్యాచరణ తో ముందుకెళ్ళుతున్నామన్నారు.



16 లో..

# మానుకోటలో .. చలి పంజా

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- గజ గజ వణుకుతున్న ప్రజలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో గత వారం రోజుల నుండి ప్రజలపై చలి పంజా విసురుతుంది. రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు గజ గజ వణుకుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఇదే తరహా ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో చలితో

## శిలలపై ప్రతిబింబిస్తున్న ఆదివాసీ సంస్కృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

**అది కొత్త రూపు సంతరించుకుంటున్న మేడారం**

మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి శుక్రవారం మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర, పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.

**గిరిజన పూజారుల అభిప్రాయంతోనే మేడారం అభివృద్ధి.**

పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే వరుసలో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని, సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు. గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు.

**251 కోట్ల నిధులతో మేడారం అభివృద్ధి**

ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు చేశారని, ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు.

**రాతితో నిర్మిస్తున్న ప్రతిష్ట కట్టడం**

గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. శిలలపై ఆదివాసీల సంస్కృతి పెద్దపీట వేస్తున్నాం.. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షి స్తున్నారనీ చెప్పారు సమ్మక్కసారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు గద్దెల ప్రాంగణంలో ఆయుర్వేద మొక్కలు పెంపకానికి ప్రణాళిక. గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. పనుల వేగవంతానకి మంత్రుల బృందం ప్రతిరోజు సమీజరుగుతోందని, జాతర అభివృద్ధి పనుల పై ముఖ్యమంత్రి నిత్యం సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాగిరెడ్డి, మైపతి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**పోలీస్ సిబ్బందిని అభినందించిన డీఎస్పీ**

**వార్షిక తనిఖీల్లో పాల్గొన్న సీఐ శ్రీలక్ష్మీ**

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

అన్నపురెడ్డిపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ ఉన్నతాధికారి కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం సందర్శించారు. తనిఖీలో డిఎస్పి వెంట జూలురుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో జరిగిన నేరాలు. వివరాలతో కూడిన రికార్డులను డిఎస్పి తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. రాబోయే నూతన సంవత్సరం. సంక్రాంతి పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన శాంతి భద్రతలుపై వివరణాత్మక సూచనలు ఇచ్చారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లుకు ఇబ్బందులు తలెత్తకుండా... పోలీస్ సిబ్బంది విధి నిర్వహణ నిర్వర్తించి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు విజయసింహారెడ్డి, రవి, ఏఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది దమోదార్, జాన్ పాషా, సురేష్, కృష్ణారావు పలువురు ఉన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు...

**ఆలయంలో ఘనంగా పంచామృతాభిషేకము**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి ధర్మకర్తలు చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలి

**రోజుకి వెయ్యి టన్నులు ఉత్పత్తి జరగాలి**

**త్వరితగతిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేయాలి..**

**కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్లు**



**రుద్రంపూర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**

నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్లు సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని, వికె కోల్ మైన్స్ లను సంబంధిత అధికారులు, విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు పర్యటించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వారు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వారు పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ ఎం.వి. ఎన్ శ్యామ్ ప్రసాద్ తో మైన్ బొగ్గు ఉత్పత్తి రవాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి బొగ్గు ఉత్పత్తి చేయు అండర్ గ్రౌండ్ లో దిగి పనులను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తిని రోజుకి వెయ్యి టన్నులు ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ఏజెంట్ మేనేజర్లకు ఆదేశించారు. అనంతరం వారు వీకే కోల్ మెన్స్ కు వెళ్ళి వ్యూ పాయింట్ నుండి ఓబీ ( మట్టి తొలగింపు) పనులను వీక్షించి త్వరితగతిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తిని చేయాలని సంబంధిత అధికారులకు వారు ఆదేశించారు. అనంతరం వారు జిఎం కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని సాధించుటకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మెరుగైన బొగ్గు ఉత్పత్తిని ఉత్పత్తి చేయుటకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు. అలాగే రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేం రాజుని అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, వీకే సీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహాతో, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్ శ్యాంప్రసాద్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# కేయు ఫార్మసీ గోల్డెన్ జూబ్లీ ముగింపు సమావేశాలకు విస్తృత ఏర్పాట్లు

**ఎడ్యుకేషన్ కేయు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :**

ఈ నెల27 – 28 తేదీలల్లో హనుమకొండ బాలసముద్రం లోని కాళోజీ కళాక్షేత్రం లో జరుగనున్న కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ముగింపు సమావేశాలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్టు ఆర్గనైజింగ్ కమిటీ గౌరవ చైర్మన్ ఆచార్య వి. మల్లారెడ్డి, చైర్మన్ ఆచార్య వి.కిషన్, కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి, ప్రవాస భారతీయుడు కన్వీనర్ డాక్టర్ సాంబా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యక్షురాలు ఆచార్య జే.కృష్ణవేణి, డీన్, కన్వీనర్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎన్. ప్రసాద్, వైస్ చైర్మన్ ఆచార్య వై. నరసింహ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ షాయేద, డాక్టర్ స్వరూప రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమానికి అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి ఫార్మసీ కళాశాలలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసిన వెయ్యికి పైగా పూర్వ విద్యార్థులు హాజరుకానున్నారు. అదేవిధంగా వంద మందికి పైగా ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, పూర్వపు వైస్ ఛాన్సలర్లు,



రిజిస్ట్రార్లు, అధికారులు, ఫార్మసీ విభాగ ఆచార్యులు పాల్గొననుండగా, మొత్తం వేయి మందికి పైగా హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమ వివరాలు..: ఈ నెల27 (శనివారం) ఉదయం 8.00 – 9.00 గంటల వరకు రిజిస్ట్రేషన్, 9.30 – 11.30 గంటల వరకు సమావేశ ప్రారంభ కార్యక్రమాలు, 11.30 – 12.30 గంటల వరకు విశ్రాంత ఆచార్యులు, ఉద్యోగులకు సన్మానం, మధ్యాహ్నం 1.00 – 2.00 గంటల వరకు మధ్యాహ్న భోజనం, 2.00 – 4.30 గంటల వరకు వివిధ బ్యాచ్‌ల పరిచయ కార్యక్రమం, 4.30 – 5.00 గంటల వరకు పూర్వ విద్యార్థులతో ఫోటో సెషన్, 5.00 – 5.30 గంటల వరకు టీ విరామం, 5.30 – 7.30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 7.30 – 8.30 గంటల వరకు విందు భోజనం, డిసెంబర్ 28 (ఆదివారం), 8.00 – 9.00 గంటల వరకు అల్పాహారం, 9.30 – మధ్యాహ్నం 12.30 గంటల వరకు పూర్వ విద్యార్థుల సమావేశం, 12.30 – 1.30 గంటల వరకు ముగింపు సమావేశం, భోజనం అనంతరం మధ్యాహ్నం 3.00 – 4.00 గంటల వరకు పూర్వ విద్యార్థుల కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ సందర్శన, 4.00 – 5.00 గంటల వరకు కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో వైస్ ఛాన్సలర్ తో తేనేటి విందు. ఈ గోల్డెన్ జూబిలీ ముగింపు సమావేశాలకు యూనివర్సిటీ విద్యార్థులు, పరిశోధకులు, బోధనా బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్గనైజింగ్ కమిటీ గౌరవ చైర్మన్ ఆచార్య వి. మల్లారెడ్డి, చైర్మన్ ఆచార్య వి.కిషన్, కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి, ప్రవాస భారతీయుడు కన్వీనర్ డాక్టర్ సాంబా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యక్షురాలు ఆచార్య జే.కృష్ణవేణి, డీన్, కన్వీనర్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎన్. ప్రసాద్, వైస్ చైర్మన్ ఆచార్య వై. నరసింహ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ షాయేద, డాక్టర్ స్వరూప రాణి ప్రకటనలో తెలిపారు.

# ఎర్రజెండాకు నూరేళ్లు - ఘనంగా సిపిఐ శతాబ్ది వేడుకలు

**మర్రిగూడ డిసెంబర్ 26(ప్రభాతవార్త):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) స్థాపనకు నూరేళ్లు పూర్తయిన సందర్భంగా తమ్మడపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శతాబ్ది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత గడ్డపై ఎర్రజెండా ఎగురుతూ నూరేళ్లు పూర్తి చేసుకోవడం గర్వకారణమని అన్నారు. కార్మికుల హక్కులు, పేదవాడికి కూడు–గూడు–గుడ్డ కల్పన, సమసమాజ నిర్మాణం, కుల–మత–వర్గ అసమానతల నిర్మూలన లక్ష్యంగా సిపిఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల వెంట నిలబడి, ప్రజా సమస్యల కోసం లాఠీలు, తూటాలను ఎదుర్కొన్న చరిత్ర ఒక్క ఎర్రజెండాకే ఉందని



ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమం వరకు సిపిఐ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కార్మికులు, కర్షకుల హక్కులు, విద్య–వైద్యం–ఉపాధి కల్పన కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఘన చరిత్ర సిపిఐదేనని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో మరింత ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సిపిఐ శతాబ్ది వేడుకల ముగింపు సభను జనవరి 18, 2025న ఖమ్మంలో 10 లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి "ఊరుకో బండి – ఇంటికో మనిషి – మనిషికో జెండా" నినాదంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, సానుభూతి పరులు కదలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ కార్యకర్తలు, నాయకులకు మిఠాయిలు తినిపించి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, మొగిలి నరసింహ, కొట్టం యాదయ్య, రాజయ్య, జిల్లా శేఖర్, పొన్నమ్మ, చెల్లం నరసింహ, బాలయ్య, వెంకటయ్య, జంగమ్మ, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలుపులు తిరుగుతున్న మదర్ డైరీ బాగోతం....

- ఎన్డీడీపీకి అప్పగింత పక్కనపెట్టి చైర్మన్ రాజీనామాకు పట్టుబడుతున్న డైరెక్టర్లు...
- ... 10 కోట్లకు నార్మల్ చైర్మన్ పదవి అమ్మకంకు సిద్ధం చేసిన ఎండి..
- .. ఏకాభిప్రాయానికి రాని డైరెక్టర్లు...

**రాజాపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

మదర్ డైరీ బాగోతం రోజురోజుకు మలుపులు తిరుగుతోంది. ప్రస్తుత చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిని బలవంతంగా పదవి నుండి దింపి 10 కోట్ల రూపాయలకు చైర్మన్ పదవిని ఓ డైరెక్టర్ కు విక్రయించేందుకు కొందరు నార్మల్ డైరెక్టర్లు సిద్ధమయ్యారు. శుక్రవారం ప్రధాన కార్యాలయం హయత్ నగర్ లోని మదర్ డైరీలో ఎండి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కుట్రకు పన్నాగం చేశారు. ఎన్డిడిపి ద్వారా మదర్ డైరీ సమస్యలు పరిష్కారంతోపాటు రైతుల ఎనిమిది బిల్లులు చెల్లింపు అవుతాయని ఇప్పటివరకు చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్లు చెప్పిన మాటలు వట్టివేనని అర్థమయిపోయాయి. ఎండి కృష్ణ ఆధ్వర్యంలో కొందరు డైరెక్టర్లు మదర్ డైరీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ ను పదవి నుండి దిగిపోయి అదే స్థానంలో కొత్త చైర్మన్ గా ఓ డైరెక్టర్ ను ఎన్నుకునేందుకు చేసిన ప్రణాళిక మరికొందరి డైరెక్టర్లతో బెడిసి కొట్టింది. 10 కోట్ల రూపాయలకు చైర్మన్ పదవిని కొనుక్కునేందుకు ఓ డైరెక్టర్ సిద్ధం కాగా తమకు లాభం చేకూరుతుందని కొందరు డైరెక్టర్లు మద్దతు ఇవ్వగా మరికొందరు వ్యతిరేకించారు. మదర్ డైరీ ని పీకల లోతు కష్టాలు నష్టాలలోకి దింపిన ప్రధాన సూత్రధారి ఎండి కృష్ణ ఈ తంతుకు కారకుడు అని తెలిసింది. ఎన్ డి డి పి కి అప్పగిస్తే తమ ఆటలు సాగవని ఎండి కృష్ణతోపాటు మరికొందరు డైరెక్టర్లు కొత్త చైర్మన్ విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఇదిలా ఉండగా జనవరి ఒకటవ తేదీ నుండి మరికొందరు రైతులు మదర్ డైరీ కి పాలు పోయకుండా ప్రైవేటు డైరీలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు పలుచోట్ల చైర్మన్లు హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయినప్పటికీ స్వలాభం స్వార్థం కోసం ఎండిడిపికి మదర్ డైరీ ని అప్పగించకుండా చేస్తున్న నాటకాలను గమనిస్తున్నట్టు పాడి రైతులు తెలిపారు. ఏది ఏమైనా పాడి రైతులను మోసం చేసే కార్యకలాపాలను ఎండి కృష్ణ కొనసాగిస్తున్నట్లు మరోసారి బహిర్గతమైంది. ఇప్పటికైనా పాలకవర్గం ఏకాభిప్రాయ నిర్ణయంతో ఎన్డీడీపికి మదర్ డైరీ ని అప్పగించి కష్టాల కడలి నుండి బయటకు తీసుకురావాలని పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# కమ్యూనిజం ద్వారానే పీడిత ప్రజలకు విముక్తి
## వీరోచిత త్యాగాలతో నిండిన ఎర్రజెండానే పేద ప్రజలకు అం డ



**డిసెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శుక్రవారం (సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ హన్మకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ బస్టాండ్ సెంటర్ లో మాస్ లైన్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) హన్మకొండ డివిజన్ సహాయ కార్యదర్శి అర్జు అశోక్ మాట్లాడుతూ భారతదేశంలో శ్రామిక, పీడిత వర్గాల విముక్తి కోసం, సోషలిజం స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ 2025 డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటోంది. నూరేళ్ల కమ్యూనిస్టు చరిత్ర ఎన్నో వీరోచిత పోరాటాలతో, అలుపెరగని సైద్ధాంతిక పోరాటాలతో నిండి ఉంది. 1925 డిసెంబర్ 26,27,28 తేదీలలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో 500 మంది ప్రతినిధులతో మహాసభ జరిపి భారత కమ్యూనిస్టు పార్టీని లాంఛనంగా స్థాపించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కార్యాలయం బొంబాయిలో ఉండాలని నిర్ణయించి, సింగార వేలును అధ్యక్షునిగా, ఆజాద్ సోహిని ఉపాధ్యక్షునిగా, ఎస్.వి. ఘాటే, జానకీ ప్రసాద్ బాగెర్ హట్టలను ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు. చారిత్రక పోరాటాలనుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తి చేయడం, ఉత్పత్తి సాధనాలు సమాజానికి చెందేలా కార్మిక, కర్షక రాజ్యాన్ని స్థాపించడం పార్టీ ప్రధాన ఆశయంగా ప్రకటించింది. స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత క్రియాశీలక సాహసోపేత పాత్ర పోషించారు. కాన్పూర్, పెషావర్, మీరట్ కుట్ర కేసుల వంటి కఠిన నిర్బంధాలను, బ్రిటిష్ వలసవాదుల నిషేధాన్ని ఎదుర్కొంటూనే ఉద్యమాన్ని నడిపారు. ముఖ్యంగా నిజాం నిరంకుశత్వం, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం, తెభాగా (బెంగాల్), వర్లీ (మహారాష్ట్ర), పున్నప్రవాయలార్ (కేరళ) పోరాటాలు భారత చరిత్రలో చెరగని ముద్ర వేశాయి. 1942 క్విట్ ఇండియా ఉద్యమం వంటి కొన్ని కీలక సందర్భాల్లో తీసుకున్న నిర్ణయాలు ప్రజల వాంఛలకు భిన్నంగా ఉండటంతో పార్టీ కొంత నష్టాన్ని చవిచూసింది. 1950ల తర్వాత ప్రవేశించిన మితవాద, అతివాద ధోరణుల ఫలితంగా 1964లో పార్టీ చీలిపోయింది. ఆ తర్వాత 1967 నక్సల్బరీ పోరాటం దరిమిలా 1969లో చారు మజుందార్ నాయకత్వంలో సిపిఐ (ఎం.ఎల్) ఏర్పడింది. అయితే, వర్గశత్రు నిర్మూలన వంటి అతివాద దుస్సాహసిక పద్ధతుల వల్ల విప్లవ శిబిరం అనేక గ్రూపులుగా విడిపోయి, సైద్ధాంతిక పిడివాదంలో చిక్కుకుపోయింది. నేటి భారతంలో పెట్టుబడిదారీ విధానం, గ్లోబల్ కార్పొరేట్ సామ్రాజ్యం కొత్త రూపాల్లో ప్రజలను దోపిడీ చేస్తున్నాయి. మతోన్మాద ఫాసిజం, కుల వివక్ష, ఆర్థిక అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేయడమే నేటి కమ్యూనిస్టుల ప్రథమ కర్తవ్యం. ఈ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ అనుభవం నక్సల్బరీ, శ్రీకాకుళ, గోదావరి లోయ, దండకారణ్య తదితర ఉద్యమాల అను భవం మనకు త్యాగాల దారినే కాదు. ఎన్నెన్నో గుణపాఠాలను, వైఫల్యాల పార్శ్వాలను అందించింది. ఆ అనుభవంతో భారత దేశంలో బలమైన ఐక్య విప్లవ కమ్యూనిస్టు పార్టీని సరైన సైద్ధాంతిక, రాజకీయ పునాదుల మీద నిర్మించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి, సంగినేని సతీష్, సాబిరీకాని మోహన్, సాగర్, పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు బి.అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట,డిసెంబర్ 26,ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తుల సందడి నెలకొంది.వరుసగా సెలవులు ఉండడంతో శుక్రవారం భక్తుల రాకతో యాదగిరి క్షేత్రం కనులపండుగగా వేడజిల్లింది. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు నిండిపోయాయి.




# మద్దులపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**అండగా ఉండండి మంత్రి శ్రీధర్**

**బాబును కోరిన సర్పంచ్ ఏల్పుల సరిత**

మహాదేవపూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన వేల్పుల సరిత, ఉపసర్పంచ్ పిప్పిరెడ్డి లచ్చిరెడ్డి, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ సరిత మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన మద్దులపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా ఎల్లప్పుడూ ప్రయత్నం చేస్తానని అభివృద్ధి సాకారంలో మంత్రి అండదండలు ఉండాలని శ్రీధర్ బాబుని కోరారు. వారు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమం లో మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బన్సోడ రామారావు, నిట్టూరి రాకేష్, మహేష్, సురేందర్, సమ్మయ్య, దుర్గయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

మల్హర్ రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యురు గ్రామంలో గల జమామసీద్ లో గ్రామ నూతన సర్పంచ్ కొండా రాజమ్మ, ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ లను ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండ రాజమ్మ, లకావత్ సవేందర్ లు కృతజ్ఞతలు తెలియజేశారు. మైనారిటీ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్,ఉప అధ్యక్షులు ఎండి హోలీ, ఎండి మున్నా, ఎండి . లతీఫ్, కమిటీ మెంబెర్స్ కలిమ్, కమల్, తజోద్దీన్,సాయక్,బాబా, జకీర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మల్హర్ రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని వాలెంకుంట గ్రామానికి చెందిన మంతెన గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు.మంథని గణేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన పుట్ట మధు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి స్వగ్రామానికి వచ్చిన యువకుడు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.ఆ కుటుంబానికి పూడ్చలేని నష్టం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మాజీ కోఆప్షన్ మెంబర్ అయుబ్ ఖాన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ఆదివారంపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుమ్మరి అంకయ్య కుటుంబాన్ని, దామరకుంట గ్రామ పంచాయతీలో అనారోగ్యంతో మృతి చెందినటువంటి పల్లె బాలరాజు, కనుకుంట్ల పోచయ్య కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర యువజాన నాయకులు జక్కురాకేష్, బిఆర్ ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, ఉప్పు సంతోష్, మానెం రాజబాబు, మున్వర్, కొండపర్తి రవి, శ్రీరాముల రజనీకాంత్, రత్న రమేష్ రెడ్డి, దుర్గం రాజేష్, ముంత బాపు, కుమ్మరి సారయ్య, ఆతుకూరి రాజశేకర్, గుండ్లపల్లి రాజు, వేములవాడ రాజబాబు, ఆతుకూరి సమ్మయ్య, బాసాని రవి, జిల్లెల్ల శంకర్, గోనె రాజిరెడ్డి, మంగలి సత్తి, డాక్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తుండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి కి ఘన సన్మానం

మల్హర్ రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని చిన్న తుండ్ల గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం క్రాంతి ని యూత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనేక సేవలందించిన గడ్డం క్రాంతి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవి వరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త గొల్ల కుమార్, మల్లారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల రవి సాగర్, యూత్ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేత

**దాతలను సన్మానించిన తాజా సర్పంచ్**

**బొమ్మ రజిత రమేష్ రెడ్డి**

మల్హర్ రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త




మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన వేముల జగ్గారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు వేముల నర్సింగరావు తన స్వగ్రామానికి నూతన వైకుంఠ రథము వాహనాన్ని గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి దాతలను శాలువాతో సన్మానించారు. తన తండ్రి జ్ఞాపకార్థం ఊరికి ఉపయోగపడే విధంగా సేవా గుణం చాటుకున్న వేముల నర్సింగరావును పలువురు గ్రామస్తులు ప్రశంసించారు. గ్రామ సెక్రటరీ హరీష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడి గా గొర్రె అనిల్ యాదవ్

చిట్యాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మండలం లో ని నైన్ పాక గ్రామానికీ చెందిన గొర్రె అనిల్ యాదవ్ ను జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడి గా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పంచిక మహేష్ యాదవ్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా జూనువాల వివేక్ యాదవ్ ను నియమించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగల రాజేందర్, యూత్ అధ్యక్షులు బియ్యాన్ని పూర్ణ చెందర్, బావు అనిల్, గోడుగు సున్ని, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్ తౌటం లక్ష్మి

చిట్యాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త;



మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని సర్పంచ్ తౌటం లక్ష్మి శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న ప్రభుత్వ వైద్య సేవలపై సూపరిండెంట్ శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆస్పత్రి అభివృద్ధికి , వైద్య సేవల కోసం తమ వంతు కృషి చేస్తామని సూపరిండెంట్ శ్రీకాంత్ కు తెలియజేశారు. సర్పంచ్ వెంట వార్డు సభ్యుడు నవీన్ ఉన్నారు.

## మహాముత్తారం గౌడ సంఘం అధ్యక్షునిగా బుర్ర రాజబాపు గౌడ్

మహాముత్తారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం మహాముత్తారం గౌడ సంఘము అధ్యక్షునిగా బుర్ర రాజబాపు గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాద్యాక్సులుగా దూలం సుధాకర్ గౌడ్, గడ్డం రాజబాపు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రాంబాపు, సంయుక్త కార్యదర్శిగా గడ్డం దేవేందర్ గౌడ్, కోశాధికారిగా ముక్కెర దేవేందర్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా ముక్కెర రాజయ్య, బాపులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## విద్యుత్ షాక్‌తో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగి మృతి

బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:



మండలంలోని కోటగడ్డ గ్రామానికి చెందిన కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగి ఊకే వెంకటేశ్వర్లు(48) ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై శుక్రవా రం మృతిచెందాడు. కొత్తపేట సబ్‌స్టేషన్ పరిధిలోని కాచనపల్లి గ్రామాంలోని రైతు తమ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరామత్తులు పరీక్షించేందుకు వెళ్లి విద్యుత్ ప్రసారం కావడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతుడు గత 15సంవత్సరాలుగా విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మృతుని వార్త తెలుసుకున్న విద్యుత్‌శాఖ ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుని బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అండగా ఉంటుంది



నెక్కొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలోని ఓటమి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులను శుక్రవారం ఆయన పరామర్శించి మాట్లాడారు. మండలంలోని బంజారుపల్లి,లావుద్యా వాగ్యాతండ, మడిపెల్లి,గుండ్రపల్లి,పత్తిపాక , సాయి రెడ్డి పల్లె,అమీన్ పెటా , అప్పాల రావు పేట గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను పరామర్శించి, ఓటమి చెందిన అభ్యర్థులకు పార్టీలో భవిష్యత్తులో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాసేవయే లక్ష్యం ఇదే పోరాట స్ఫూర్తితో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని ఆశీర్వదిస్తారని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,,మండల సీనియర్ నాయకులుకొమ్ము రమేష్ యాదవు మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాని, క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్ లు. మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార

_చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ముఖ్యంగా కార్మికులు, కర్షకుల కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు గుంపల్లి మునీశ్వర్, మండల సహాయ కార్యదర్శి గుగులోతు నరసింహ, అడప సత్తయ్య, ఎదురబోయిన సాంబయ్య, అరిగెల రాజు, మార్గం రాజ్ కుమార్, సంపత్, పానుగంటి జైపాల్, కార్తీక్, మహేందర్, నరసింహ, చెన్నమల్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం :పెద్ది

చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త



ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడినంత మాత్రాన అధైర్య పడద్దని తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇటీవలే జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచి ఓటమి చెందిన కోనాపురంలోని చిలువేరు రవి, ఖాదర్ పేటలో కూసా రామ రవికుమార్, ఎల్లాయిగూడెంలో కందికొండ విజయ్ కుమార్, బోజర్వు గడ్డల బిక్షపతి, ధర్మ తండాలో బోడబద్రు, శంకరం తండా శ్రేణులను శుక్రవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నైతిక గెలుపు తమదే అన్నారు. మండలంలో మేజర్ గ్రామపంచాయతీలో గులాబీ జెండా ఎగురవేశామన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు పాల్పడిందన్నారు. ఈ ఎన్నికలతోనే కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ మొదలైంది అన్నారు. అభ్యర్థులు కూటమిని సవాలుగా తీసుకొని వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఇదే స్ఫూర్తితో ముందడుగు వేస్తే గెలుపు మనదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తో పాటు మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన పెద్ది



ఖానాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు జాటోత్ పర్శ, కిష్టుల తల్లి మరణించగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. మృతదేహంపై పూలమాలవేసి, ఓదార్చి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మాజీ ఏఎంసి చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్, గ్రామ పార్టీఅధ్యక్షులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బండమీదిమామిడి తండా సర్పంచి ఎన్నికలలో పోటీ చేసి ఓటమిపాలైన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బోడ శంకర్ ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఓదార్చి అన్నివేళలా అండగా ఉంటానని అధైర్య పడద్దని అన్నారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి
## -పశువులను రక్షించుకోవాలి
## -జీవాలకు నట్టల మందు పంపిణీ



దుగ్గొండి,డిసెంబర్ 26,ప్రభాతవార్త

పశు సంపదను పెంపొందించుకోవాలని స్థానిన సర్పంచ్ మోడెం శ్రీలతమల్లేష్ అన్నారు.మండలంలోని తిమ్మంపేటలో శుక్రవారం గొర్రెలకు నట్టల మందు పంపిణీ చేశారు.1013 గొర్రెలకు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలకు మోకలకు ఎలాంటి వ్యాధుల రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.రైతులకు పశులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి బాలాజీ సిబ్బంది పావని ప్రసాద్,గోపాల మిత్ర రైతులు పాల్గొన్నారు.

## మృతిరాలు కుటుంబానికి పరామర్శ



దుగ్గొండి,డిసెంబర్ 26,ప్రభాతవార్త

మండలంలోని బిక్కాజిపల్లె గ్రామానికి చెందిన కొండ్లె సరోజన అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.ప్రార్థవదేహానికి బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు.మృతురాలు కుమారులు కొండ్లె రాజేందర్,రవీందర్‌లను పరామర్శించి ఓదార్చారు.ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ పరామర్శలో గ్రామ సర్పంచ్ బండారి రమేష్,జిల్లా కార్యదర్శి కురిమిల్ల రమేష్, బిసి జేఏసీ మండల చైర్మన్ బండారి ప్రకాష్, శివాజీనగర్ సర్పంచ్ సుకినే నాగరాజు,నాయకులు మారపాక రమేష్, నల్ల రాధాకిషన్, ఇజ్జగిరి శ్రీలత బుచ్చయ్య, మేర్గు సూరమ్మ, ఐలయ్య,తాత రాజన్న, గుండెకారి నర్సింగరావు, మాడిశెట్టి మహేష్,తానం రాజు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో మహిళ మృత్యువాత

చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త





విద్యుత్ ప్రమాదంలో మహిళ మృత్యువాత పడిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో శుక్రవారం నెలకొంది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పల్నాటి సబిత 35 అనే మహిళ తాము చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నీళ్లు పట్టసాగిందన్నారు. నీళ్లు రాకపోవడంతో లెవెల్ పోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలిందన్నారు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మూర్తి చెందిందన్నారు. ముత్తురాలికి భర్త లింగమూర్తి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా చిన్న వయసులోనే తల్లిని కోల్పోవడంతో చిన్నారులు రోదన పలువురిని కంటతడి పెట్టించింది. కాగా ప్రమాదంలో మహిళ చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. కాగా గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు ఘటనా స్థలానికి చేరుకొని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కాగా మృతురాలి భర్త లింగమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## కష్టపడి పని చేసిన నాయకులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట రూరల్ మండలంలోని గురిజాల గ్రామం బండారి చిన్న వెంకటేశ్వర్లు, జిజిఆర్ పల్లి కత్తుల కుమారస్వామి, చిన్న గురిజాల పోతూ శంకర్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమి చెందిన అభ్యర్థులను పరామర్శించారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఓటమి చెందిన అభ్యర్థులకు వారి కుటుంబలకు పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో వారికి పార్టీలో సముచిత స్థానంలో గౌరవిస్తుంది అని తెలియజేశారు.ఇదే పోరాట స్ఫూర్తితో గ్రామాలలో ప్రజలకు సేవ చెయ్యాలని,భవిష్యత్తులో ప్రజలు మిమ్మల్ని గెలుపుతో ఆశీర్వదిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మండల ఎన్నికల కన్వీనర్, మండల పార్టీ కార్యదర్శి,మండల నాయకులు,క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త



నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్ సురేఖ మనవరాలు 21వ బారసాల వేడుకలో పాల్గొని చిన్నారి ఇషాని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. వారితోపాటు మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు అబ్దుల్ నబీ,దాసరి శ్రీనివాస్,క్లస్టర్ ఇంచార్జ్ లు బొల్లెబోయిన విరస్వామి, కారింగుల సురేష్ గౌడ్,రామాలయం కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,నాయకులు ఈదునూరి వెంకన్న,కోటి రెడ్డి,మాతంగి రాజు,రేగుల అశోక్,గడ్డం రమేష్, మంగళపల్లి వెంకటేశ్వర్లు, మాతంగి కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ పున : ప్రారంభించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.









ములుగు జిల్లా అంటేనే పర్యాటకాల ఖిల్లా. పరవశించే ప్రకృతి సౌందర్యంతో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో మంత్రి సీతక్క ములుగు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల్లో బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ఒకటని ఇక్కడ పర్యాటకులకు కనువిందు కలిగించే ప్రదేశాలు సందర్శకులను ఆకర్షించే విధంగా ఉంటాయని పర్యాటకులు బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ను సందరించండని కోరారు. తాడ్వాయి అడవి మధ్యలో జలగలంచ వాగులో అటవీ శాఖ వారు ఏర్పాటు చేసిన పర్యాటక ప్రాంతం బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ను శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క పునఃప్రారంభించారు. మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీల సింహగర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

తెలంగాణ ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు.



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:.** వెంకటాపురం మండల కేంద్రంలో రోడ్లు భవనాల శాఖ అతిధి గృహం ఆవరణలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ వారి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ములుగు జిల్లా ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓసి సామాజిక వర్గంలో అగ్రకులాల వారు చాలామంది ఉన్నారని ఈ కోవలో రాజులు రెడ్లు కమ్మ ఎలమ బ్రాహ్మణ ఆర్యవైశ్య తదితర ఆరు కులాలు ఓసి సామాజిక వర్గంలో ఉన్నాయని ఓసి లో కూడా అత్యంత పేదవారు కూడా ఉన్నారని రాజ్యాంగం రాసుకొని చాలా సంవత్సరాలు గడిచినప్పటికీ ఓసి సామాజిక వర్గానికి ఎటువంటి రిజర్వేషన్లు కానీ, ఉద్యోగాలు కానీ, లేక ఓసి సామాజిక వర్గం చాలా వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న ఓసి సామాజిక వర్గానికి వరుగుతున్నది ఏమీ లేదని ఓసి లో ఉన్న పేదవారికి రిజర్వేషన్లలో పెంపు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రకులాల్లోని పేదలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వాలు దిగి రావాలని అందుకు జనవరి 11 ఆదివారం సాయంత్రం మూడు గంటలకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం హనుమకొండ మహానగరంలో ఓసీల సింహగర్జన మహాసభను నిర్వహిస్తున్నామని ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఓసి జాయింట్టెక్షన్ కమిటీ వారు, ఆయా ఓసి కుల సంఘాలు, మహిళా సంఘాలు, పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కొమరెల్లి భూమి రెడ్డి, ములుగు జిల్లా రెడ్డి సంఘం మహిళ అధ్యక్షులు రెడ్డి సంధ్యారెడ్డి నాగారం అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి వెలిగందుల మాధవ్ వెంకటాపురం మండల ఓసి సామాజిక వర్గ నాయకులు, వేల్పూరి లక్ష్మీనారాయణ సూరపునేని నాగేశ్వరరావు పోలిన నవీన్ కుమార్ పుల్లారావు బచ్చు పూర్ణచందర్ సోమశేఖర్ వేల్పూరి రాజేష్ మోదాల సంతోష్ వేల్పూరి శ్రీనివాస్ పిట్ట సాయిబాబు నరసింహాదేవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేశారు.

## మట్టిలో మాణిక్యాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు. ఆదినారాయణ.

**మంగపేట డిసెంబర్26, ప్రభాతవార్త.** మంగపేట మండలం చేరుపల్లి ఎస్ సీ కాలనీలోని ఎదురుగట్ల రామస్వామి కొడుకు ఎదురుగట్ల రాజ్ కుమార్ అథ్లెటిక్స్ రన్నింగ్ విభాగం లో సికింద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి మెడల్ తీసుకున్నాడు, అదేవిధంగా ఇదే కాలనీకి చెందిన యెంపెల్లి ఎల్లయ్య (లేట్ ) కుమారుడు యెంపెల్లి రంజిత్ అథ్లెటిక్స్ జావిలిన్ త్రో విభాగంలో హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి పోటీలో రెండో ర్యాంక్ సాధించి మెడల్ తీసుకున్నారాని తెలిసిన వెంటనే ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ బీ సీ సెల్ మంగపేట మండల అధ్యక్షులు ముతినేని ఆదినారాయణ తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి చెరుపెల్లి గ్రామస్థులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు సమక్షంలో శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్బంగా చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, అట్టడుగు పేద దళిత కుటుంబంలో పుట్టిన ఈ యువకులు మారుమూల కు గ్రామం నుండి రాష్ట్ర స్థాయి రెండో ర్యాంక్ సాధించడం చాలా అభినందించ దగ్గ విషయం అని వీరిని గ్రామంలో ఉన్న యువకులు ఆదర్శం గా తీసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని తెలియజేశారు. వీరి ప్రతిభని రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి నేషనల్ స్థాయిలో రానించడానికి సహాయ సహకారాలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా ముతినేని ఆదినారాయణ మాట్లాడుతూ వీరు రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్ సాధించిన మా గ్రామానికి గొప్ప పేరు తీసుకువచ్చారని వీరు ఇంకా ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని, గ్రామస్థులందిరి సహాయ, సహకారలు ఉంటాయాని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రామ్మోహన్,ఎదురుగట్ల రామస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, గ్రామస్థులు యెంపెల్లి తరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ప్రోకామ్ స్లామ్‌లో మెరిసిన ఎర్రమట్టి నేల బిడ్డ.

ప్రోకామ్ స్లామ్ ప్రతిష్మాత్మక పతకం సాధించిన

బలభక్తుల వెంకటేశ్వర్లు.





**మల్లంపల్లి ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయి ఎండ్యూరెన్స్ రన్నింగ్ ఈవెంట్‌లో మెరిసి ప్రోకామ్ స్లామ్ ప్రతిష్మాత్మక పతకం సాధించి ప్రాంత గర్వంగా నిలిచారు ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామానికి చెందిన ఆర్పీఎఫ్ మాజీ సబ్ ఇన్‌స్పెక్టర్ (విరమణ) బలభక్తుల వెంకటేశ్వర్లు. ప్రోకామ్ స్లామ్ ఇంటర్నేషనల్ ప్రమోషన్‌లో భాగంగా నిర్వహించిన పలు నిర్ధిష్ట రన్నింగ్ ఈవెంట్స్‌లో అద్భుత ప్రతిభ కనబరచిన వెంకటేశ్వర్లు, ఇటీవల కోల్‌కతాలో టాటా స్టీల్ వరల్డ్ నిర్వహించిన మారథాన్‌లో 25 కిలోమీటర్ల విభాగాన్ని 2 గంటలు 28 నిమిషాల్లో పూర్తి చేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రోకామ్ స్లామ్ మెడల్‌ను డైరెక్టర్ కెవిన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇంతకుముందు ముంబైలో 42 కిలోమీటర్లు, బెంగళూరులో 10 కిలోమీటర్లు, న్యూఢిల్లీలో 21 కిలోమీటర్ల రన్నింగ్ ఈవెంట్స్‌లో పాల్గొని ప్రతిభ చాటిన వెంకటేశ్వర్లు, విశ్రాంతి తర్వాత కూడా క్రీడల పట్ల పట్టుదలతో సాధన కొనసాగిస్తూ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.ప్రోకామ్ స్లామ్ పతకం సాధించిన వెంకటేశ్వర్లును రామచంద్రపూర్ గ్రామస్థులు, అధికారులు, స్నేహితులు అభినందించారు.

## ఓసి సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

చలో వరంగల్ సభను విజయవంతం చేయండి

ఓసి జేఏసీ నాయకులు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 26** మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వరంగల్ జిల్లా కేంద్రంలో జనవరి 11 , 2026 తేదీన నిర్వహించే ఓసి సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ జేఏసీ నాయకులు ఓసి సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఓసి సింహ గర్జన జిల్లా గౌరవ అధ్యక్షుడు భూమిరెడ్డి మాట్లాడుతూ ఓసీల జనాభా ప్రాతిపదికన రావలసిన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, ఓసీ ల్లో కూడా అనేకమంది నిరుపేదలు ఉన్నారని వివరించారు. జాతీయ మరియు రాష్ట్ర స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పలు డిమాండ్ల సాధనకు చలో వరంగల్ సభకు ఓసీలు లక్షలాదిగా తరలి వచ్చి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సంధ్య రెడ్డి వివిధ సంఘాలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ,సూరపనేని నాగేశ్వరరావు ,ఘనపనేని శ్రీనివాస్, తుమ్మ మల్లారెడ్డి ,మోహన్ రెడ్డి ,సూర్యనారాయణ శర్మ ,నూక ప్రభాకర్ బోలసాని గౌరీ శంకర్ , నాగేశ్వరరావు శర్మ ,బచ్చు సతీష్ ,కోనేరు నగేష్ చావా భాస్కర్, బచ్చు సత్యనారాయణ, వెల గందుల మాధవ్, సిరిపురం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదేలే... వచ్చే పదేళ్ల కాలంలో వరుసగా కాంగ్రెస్ దే విజయం

### భువనగిరి కాంగ్రెస్ కంచుకోటగా మార్చాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు సన్మానం





**బీబీనగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఎన్నిక ఏదైనా సరే తగ్గేదేలే... వచ్చే పదేళ్ల కాలంలో వరుసగా స్థానిక ఎన్నికలకు మొదలు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ప్రజలతో కలిసి పనిచేసి మంచి పేరు సంపాదించి చరిత్రలో నిలవాలని అన్నారు. గ్రామ పాలనలో బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ అహంకారానికి తావివ్వకుండా ప్రజలతో కలిసి మెలిసి పనిచేయాలని ఆయన సూచించారు. భువనగిరి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మార్చాలని, అంతర్గత విభేదాలు లేకుండా ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ స్థానాలు గెలుపొందాయి అని అన్నారు. భువనగిరి నియోజకవర్గం 40 సంవత్సరాల అనంతరం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని, 40 ఏళ్ల పోరాటం తర్వాత భువనగిరి చరిత్ర కాంగ్రెస్ పార్టీ తిరగ రాసిందని అన్నారు. భువనగిరి నియోజకవర్గం లో మార్పు మొదలైందని, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల తర్వాత అత్యధిక సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర తిరగ రాయడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కాలువల మరమ్మత్తుల కోసం 485 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నదని వివరించారు.

నియోజకవర్గ పరిధిలో పలు రోడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో పనులు చేయ నున్నట్లు తెలిపారు. ప్రతి ఊరికి బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రతి హాస్టల్లో వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు

### వెంకటాపురం మండలం కేంద్రంలో జెండా ఆవిష్కరించిన

### సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

**.వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** భారతీయ కమ్యూనిస్టు పార్టీ



శతవత్వం తాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో గెస్ట్ హౌస్ ముందర పార్టీ దిమ్మ వద్ద జెండా ఆవిష్కరణను సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పుట్టి 100 సంవత్సరాలు గడిచిన పేద ప్రజల జీవితాలు చెక్కుచెదరఖండ ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. జనవరి 18 వ తారీఖున ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మిక సోదరులను అన్ని ప్రజాసంఘాల నాయకులను సానుభూతిపరుల్ను అభిమానులను కోరారు. ఇదే సందర్భంగా మహిళలు ఎర్ర చీరలు ధరించి పురుషులు ఎర్ర చొక్కా ధరించి అధిక సంఖ్యలో హాజరై ఈ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఇదే సందర్భంగా సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు వారికి తోచిన సహాయం అందించాలని మా కార్యకర్తలు తమ ఇళ్ల వద్దకు వచ్చి విరాళాలు సేకరిస్తారని అందుకు మీరు స్పందించి కమ్యూనిస్టులకు మీకు తోచిన సహాయం అందించాలని పిలుపునిచ్చారు. పేదలపై అన్యాయనీ ఎదిరించేది కమ్యూనిస్టు పార్టీ అని పార్టీలను ఆశీర్వదిస్తారని ఈ సందర్భంగా అందరికీ మనవిచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కార్యదర్సి కట్లరాజు, ఆనారాయణ, బొల్లె నరసింహరావు, అప్పాల సత్యం, సిహెచ్ లక్ష్మీనారాయణ, మహిళా కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడానికి ఎన్నో త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే

### :సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ




**రామన్నపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త** ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ముఖ్యం కాదని, ప్రజల సమస్యలు తీర్చడం ముఖ్యమని తెలిపిన పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరించి సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ, సిపిఐ పార్టీ ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో డిసెంబర్ 26, 1925న ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు సిపిఐ పార్టీ ప్రజల అవసరాలకు అనుగుణంగా, ప్రజా సమస్యల పరిష్కారమే నినాదంగా, ఎందరో నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారని పూర్తి చేశారు. కొందరు తమ ప్రాణాలను సైతం అర్పించారని, రాజకీయాలంటే ఎమ్మెల్యే ,ఎంపీ పదవులు కాదని ప్రభుత్వాలు ఏర్పాటు చేయడమే కాదు ప్రజా సేవ చేయడం, ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం ప్రజల అవసరాలను తీర్చడమే నిజమైన రాజకీయమని నిరూపించినటువంటి పార్టీ సిపిఐ అని దానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, బొమ్మగాని ధర్మ బిక్షం, గుర్రం యాదగిరి రెడ్డి , ఎం.పీలుగా, ఎమ్మెల్యేలుగా రికార్డు మెజారిటీలతో గెలిచి కూడా తమ ఆస్తులను, జీవితాలను త్యాగం చేశారే తప్ప ఎవరు కూడా ఆస్తులను కూడ పెట్టుకోలేదని రామన్నపేటలో బడుగు వెంకటయ్య, ఎర్ర అర్జున్ సిపిఐ పార్టీకి ఎనలేని సేవలు చేశారని నేడు వారి అడుగుజాడల్లోనే సిపిఐ పార్టీ వారసులంగా ప్రజల మధ్య ఉంటున్నామని అన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని చూసి దేశమంతా గర్వపడుతుందని, నిరుపేదలు లేని రాష్ట్రంగా వారు చేసిన కృషిని అందరూ అభినందిస్తున్నారని, నేడు దేశమంతా కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని నిజమైన రాజకీయాలంటే కమ్యూనిస్టులదే అని అందరికీ అర్థం అవుతుందని, సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జనవరి 18న జరిగే భారీ బహిరంగ సభను పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ రామన్నపేట పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, భారతమ్మ, గంగాపురం వెంకటయ్య వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం యాదయ్య, కళ్లెం యాదగిరి, సంగిశెట్టి పాండు, ఊట్కూరు కృష్ణ, ఐలాపురం నరసింహ, రచ్చ దయాకర్, పర్షా సుదర్శన్ పాల్గొన్నారు.

# ఓటమి తర్వాత కూడా మాట నిలబెట్టుకున్న శీల వెంకన్న

### కోటమర్తి గ్రామంలో నమాజ్ వేదిక నిర్మాణానికి శంఖుస్థాపన



**అడ్డగూడూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండలంలోని కోటమర్తి గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శీల వెంకన్న యాదవ్ ముస్లిం సోదరులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ముస్లిం సోదరుల పండుగల సందర్భంగా నమాజ్ నిర్వహణకు వేదిక ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట మేరకు శుక్రవారం వేదిక నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు శీల ఎలేందర్, గూడ శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

**భువనగిరి రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక వివరాలు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా జక్కా రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కటికే జంగయ్య యాదవ్, కాశపాక శ్రీరామ్, నాగేల్లి గిరిజా రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ర్యాకల సంతోష శ్రీనివాస్, కార్యదర్శిలుగా బోయిని కళ పాండు, కంకల లలిత కిష్టయ్య, సంయుక్త కార్యదర్శిలుగా కొండూరు ధనమ్మ సత్యనారాయణ గౌడ్, తోటకూరి శంకరయ్య, కోశాధికారిగా, పడాల వెంకటేశ్వర్లు, కార్యవర్గం సభ్యులుగా, గోద రమాదేవి శ్రీనివాస్ గౌడ్, గాదే యశోద, కమ్మగాని మనోహర నరసింహ గౌడ్ లను మండల సర్పంచ్ ల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న భువనగిరి మండల సర్పంచ్ లందరికీదరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మధుసూదన్ రెడ్డి నాయకులు.. కేశపట్నం రమేష్, గోద శ్రీనివాస్ గౌడ్, బోయిని పాండు, కంకల కిష్టయ్య, సుబ్బూరు రమేష్, ర్యాకల శ్రీనివాస్ నోముల మహేందర్ రెడ్డి, కమ్మగాని నరసింహ గౌడ్, మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అత్యవసరమైన ప్రతి చోట అభివృద్ధి పనులు

## ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



ప్రభాతవార్త సుబేదారి:

ఏబీసీ కేటగిరిలలో నిధుల మంజూరు..జనవరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు..60 వ డివిజన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన అభివృద్ధి పనులను ఏబీసీ కేటగిరీలలో అత్యవసరం ఉన్న చోట నుంచి తొలి ప్రాధాన్యతగా పనులను చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున ఎమ్మెల్యే 60 డివిజన్ లోని టీచర్స్ కాలనీ మరియు వాజ్ పాల్ కాలనీలో రూ.65 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 60 డివిజన్ లలో సూమర్ 5 కోట్ల పై చిలుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్లకు 50 లక్షల నిధులను కేటాయించిన దాఖలాలు కూడా లేవని అన్నారు.ఇప్పటికే నటనలో ప్రధాన సమస్యలుగా ఉన్న రోడ్లను వేయడం జరిగిందన్నారు.రానున్న ఏడాదికాలంలో దాదాపు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.అభివృద్ధి విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.వరంగల్ మహా నగరానికి తలమానికంగా ఉండేలా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా వచ్చే నెలలో ప్రారంభం జరగనున్నదని తెలిపారు.మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలోనే పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మేడరం జాతర దృష్టిలో పెట్టుకుని కాజీపేట ఆర్‌వోబి పనులను ప్రజా రవాణాకు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్రం అధీనంలో ఉన్న రైల్వే వారిని కోరడం జరిగిందని తెలిపారు. మామునూరు విమానాశ్రయ భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి కావచ్చినదని నిర్మాణ పనులను ప్రధాన మంత్రి గారిని కలిసి ఆహ్వానించడానికి ప్రభుత్వం చూస్తుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.తదనంతరం వాజ్ పాల్ కాలనీలోకి అంతర్గత రోడ్లను పరిశీలించారు.స్థానికంగా ఉన్న కెయూసి ఎంప్లాయ్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అభినవ్,మాజీ కార్పొరేటర్ నాగరాజు,డివిజన్ అధ్యక్షులు పున్నం,నాయకులు సమ్మయ్య,శ్రీనివాస్, యుగేందర్ ,కాలనీ వాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మన పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత" ది బజరంగ్ ఫౌండేషన్

ప్రభాతవార్త సుబేదారి:



గురువారం రోజు ఉదయం ది బజరంగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎక్సైజ్ కాలనీ రాజీవ్ పార్క్ దగ్గర జరిగిన అవేర్నెస్ అబౌట్ కమ్యూనిటీ క్లీన్లైనస్ అండ్ సివిక్ సెన్స్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎక్సైజ్ కాలనీ వాసులు మరియు కమిటీ సభ్యులు రాజీవ్ పార్కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.ఈ కార్యక్రమంలో రాజు పార్క్ బయట ఉన్న చెత్తని వారందరూ స్వచ్ఛందంగా శుభ్రం చేసి, ప్రజలకి మన పరిసరాలు శుభ్రంగా ఉంచడం మన బాధ్యత అని ఒక సందేశం ఇచ్చారు, ఈ సందర్భంగా కాలనీవాసులు ది బజరంగ్ ఫౌండేషన్ వారిని అభినందించడం జరిగింది . ఇలాంటి అవగాహన కల్పించే కార్యక్రమాలు మరెన్నో చేయాలని ప్రోత్సహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కాలనీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి ,భాను , డాక్టర్ సుధాకర్ రెడ్డి పుల్లూరు సుధాకర్ నూకల జితేందర్ రెడ్డి కేతిడి దీపక్ రెడ్డి , మరియు ఫౌండేషన్ సభ్యులు రాజా విక్రమ్ రెడ్డి వంశీ సతీష్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అలరించిన చొప్పరి జోన్ సోషల్

ప్రభాతవార్త సుబేదారి:



అంతర్జాతీయ లయన్స్ క్లబ్ 320డ వరంగల్ జిల్లా రీజియన్-4, జోన్-3కి చెందిన జోన్ చైర్ పర్సన్ లయన్ చొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "చొప్పరి జోన్ సోషల్ " కార్యక్రమము శుక్రవారం నాడు సభ్యులను అలరించింది. జోన్ పరిధి లో ఉన్న క్లబ్ లు శాంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామంలోని మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జోన్ చైర్‌పర్సన్ లయన్ చొప్పరి సోమయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఈ లయనిస్టిక్ సంవత్సరములో జోన్ పరిధిలోని క్లబ్ లలో నిర్వహించిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు.ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి గారు, రెండవ ఉప జిల్లా గవర్నర్ లయన్ పి. హరికిషన్ రెడ్డి, మాజీ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ లయన్ వెంకట్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. కె. సుధాకర్ రెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, జి ఎస్ టి కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, జయంతి కోఆర్డినేటర్ టి వెంకట్ రెడ్డి అలాగే పలువురు జిల్లా క్యాబినెట్ సభ్యులు, గ్లోబల్ యాక్షన్ కొలాబరేటివ్ టీమ్ నాయకులు పాల్గొన్నారు. హనుమకొండ థౌజెండ్ పిల్లర్స్, ఆత్మకూరు దేశాయ్, ఆపద్బంధు, హనుమకొండ న్యూ శాయంపేట క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులురులు, ఇతర క్లబ్బుల జోన్ చైర్‌పర్సన్లు, రీజియన్ చైర్‌పర్సన్ లయన్ ఊరుకొండ రాజేందర్, దుస్స శివశంకర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సంబరంలో ఆటపాటలు, లేడీ లయన్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఆటలు, పాటలతో ఉత్సాహంగా సాగాయి. సభ్యులందరూ ఆనందోత్సాహాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జోన్ చైర్‌పర్సన్ లయన్ చొప్పరి సోమయ్య, హన్మకొండ థౌ జెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు, సెక్రటరీ వైద్యం రాజగోపాల్, క్లబ్ ప్రోగ్రాం చైర్ పర్సన్ పాము శ్రీనివాస్, కో చైర్ పర్సన్ జూలూరి చంద్రశేఖర్ తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

డిసెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ 54 వ డివిజన్ పోచమ్మకుంట ప్రాంతంలో విశ్వ బ్రాహ్మణ మరియు సగర (ఉప్పర) కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన భూ కేటాయింపు పత్రాలను ఆయా కుల సంఘాల పెద్దలకు ఎమ్మెల్యే నాయిని అందజేశారు.ఈ సందర్భంగా ముందుగా కేటాయించిన స్థలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పోచమ్మకుంట ప్రజలు పార్టీలకు అతీతంగా తనపై నమ్మకంతో ఓటు వేశారని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసానికి తగ్గట్టుగానే అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.కమ్యూనిటీ హాల్‌ల కోసం కేటాయించిన స్థలాలను త్వరితగతిన అభివృద్ధి చేసి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే స్థలాన్ని చదును చేయించేందుకు తన సొంత నిధులు కూడా వినియోగిస్తానని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. కుల సంఘాలకు సొంత భవనాలు ఉంటే సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు సక్రమంగా నిర్వహించుకోవచ్చని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏ వర్గానికీ అన్యాయం జరగదని, అభివృద్ధి ఫలాలు అన్ని కులాలు, అన్ని వర్గాలకు చేరేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.స్థానికంగా పోచమ్మతల్లి ఆలయ అభివృద్ధికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. డివిజన్లో అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధుల నుంచి 15 లక్షలను ఇస్తానని తెలిపారు. విశ్వ బ్రాహ్మణ, సగర కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా విరిగిన చెట్టు కొమ్మ తొలగింపు

ధర్మసాగర్ డిసెంబర్26(ప్రభాతవార్త) :



ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం లారీ తాకి రహదారికి అడ్డంగా విరిగిపడి ఉన్న చెట్టు కొమ్మను నూతనంగా గెలిచిన ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా చొరవతో తొలగించారు. చెట్టు కొమ్మ కారణంగా వాహనాలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించారు.స్థానిక ప్రజల సహకారంతో చెట్టు కొమ్మను రహదారి నుండి తొలగించి రాకపోకలకు ఏర్పడిన ఆటంకాన్ని పూర్తిగా నివారించారు. ఈ చర్యతో గ్రామ ప్రజలు, వాహనదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియాను గ్రామస్థులు అభినందించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రతే తన ప్రధాన లక్ష ్యమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## హోటల్ అశోక వసంతోత్సవాలు

### ఆతిథ్య రంగంలో 40 ఏళ్ల విశిష్ట సేవల

### సంబరాలు ఈనెల 31 వరకు 10 శాతం డిస్కౌంట్

డిసెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



ట్రైసిటీ నడిబొడ్డున ఉన్న హనుమకొండలోని హోటల్ అశోకా ఇప్పుడు 40 ఏళ్ల వసంతోత్సవాలు జరుపుకుంటోంది.. ఓరుగల్లు సంస్కృతి సంప్రదాయాలతో అతిథి సేవలో హోటల్ అశోకా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. దేశాధినేతలు, ప్రధానులు, పలువురు ముఖ్యమంత్రులు, మంత్రులు ఉన్నతాధికారులు.. రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక మంది ఈ హోటల్‌లో ఆతిథ్యం పొందినట్లు అశోకా యాజమాన్యం పేర్కొంది. పరిశుభ్రతే పరమావదిగా, రుచి శుచికరమైన భోజనం, విలాసవంతమైన గదులకు చిరునామా హోటల్ అశోకా అని, ఓరుగల్లు ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు, ఆలయాలు దర్శించుకోవాలంటే.. హనుమకొండకు రావాల్సిందేనని.. హోటల్ అశోకా ఆతిథ్యం పొందాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 16 నుండి 31 వ తేదీ వరకు రూమ్ బుకింగ్, ఫుడ్, లిక్కర్లపై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రజాప్రతినిధులకు జాతర ఆహ్వానం

ఐనవోలు,ప్రభాతవార్త



ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ మల్లి కార్జున స్వామి దేవాలయంలో జనవరి మాసంలో జరగనున్న మల్లన్న జాతర బ్రహ్మోత్సవా లకు వర్ధన్నపేట,స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేలు కె. ఆర్ నా గరాజు,కడియం శ్రీహరి,ఎంపీ కడియం కావ్యలను ఆలయ ఈవో కందుల సుధాకర్,ఆల య చైర్మన్ కమ్మగొని ప్రభాకర్లు ఆహ్వానిస్తూ వాల్ పోస్టర్లను అందజేసి అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలకు రావా లని వారు కోరారు. శుక్రవారంఎమ్మెల్యేలు,ఎంపీలను వేరు వేరుగా ఆలయ ఈవో,చైర్మన్ లు,అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి జాతరకు రావా లని కోరారు.కలిసిన వారిలో జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్, అర్చకులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు బొల్లెపల్లి మధు గౌడ్ తదితరులున్నారు.

# ఫామ్ హౌస్ నుండి కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడు

**చిల్లర మాటలు కాదు రాష్ట్ర అభివృద్ధి కోసం మాట్లాడు**

**మాజీ సీఎం హోదాకు తగ్గట్టు వ్యవహరిస్తే స్వాగతిస్తాం**

**తోలు తీస్తా డోలు కడుతా అంటే తొండలు జొర్రిచ్చి కొడుతాం**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కరాటే ప్రభాకర్**



**వరంగల్ సిటీ డిసెంబర్ 26 ప్రభాతవార్త**

పదేళ్ల రాష్ట్రాన్ని దోచుకున్నది చాలక కాంగ్రెస్ ప్రభుత్వంను బదునాం చేయడం కేసీఆర్ కుటుంబం చిల్లర రాజకీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కరాటే ప్రభాకర్, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న అన్నారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడడానికి మొహం లేని కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి పనికి మాలిన మాటలతో తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. అప్పుల పాలు చేసిన తెలంగాణను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అభివృద్ధి వైపు నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓర్వలేక కేసీఆర్ కుటుంబం చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. డొక్క చీలుస్తాం డోలు కడతాం తోలు వలుస్తాం అని ఉద్దెర మాటలతో దిగజారుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అంతగనం తోలువలిసి చెప్పులు కుట్టుకునే ఉద్దేశం ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వరంగల్లో మూతపడిన తోలు ఫ్యాక్టరీని తిరిగి ఓపెన్ చేయించి అప్పచెప్పుదామని అన్నారు. గతంలో దొంగ పాస్ పోర్టులతో ఎగుమతి చేసిన అనుభవం తోలు ఫ్యాక్టరీకి ఎగుమతి చేయడానికి పనికొస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధికి మాట ఇచ్చిన పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న రేవంత్ రెడ్డిని కామెంట్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెల్చి చెప్పారు. కెసిఆర్ కు దమ్ముంటే టిఆర్ఎస్ పార్టీకి పునాది వేసిన ఓరుగల్లు జిల్లాకు ఇప్పుడు వస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు గౌరవంగా ఇచ్చిన ప్రతిపక్ష పాత్రను పోషించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారగోని మురళీ గౌడ్, బింగి రాజేశ్వర్, బత్తుల రమేష్, టి. భాస్కర్, శామంతుల కిరణ్, సంగీత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో గ్రామీణ అభివృద్ధి , ప్రజాసేవ ప్రయోగశాలగా గంగాదేవి పల్లె

**గీసుగొండ ప్రభాతవార్త.**




వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని గంగదేవి పల్లి జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన పంచాయితీనిసందర్శించుటకు ఈ రోజున ( శుక్రవారం ) "జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రామన్నగూడెం గ్రామపంచాయతీ ( జూబ్లీ నగర్ ) గ్రామ సర్పంచ్ : మూల గుండ్ల లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ : బత్తుల శ్రీధర్, వార్డు సభ్యులు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు మొత్తం 75 మంది హాజరైనారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామ సర్పంచ్ శాగ కవిత అశోక్ గ్రామము నుండి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి 17 మంది హాజరు కావడం జరిగింది. ఈ సందర్శకులకు గంగదేవి పల్లి గ్రామ ప్రజలు ఐక్యతతో వివిధ కమిటీలుగా ఏర్పడి గ్రామ పంచాయితీకి తోడ్పాటును అందిస్తూ, కమిటీలను సమన్వయం చేస్తూ నిత్యం వారితో సమావేశాలు జరుపుతూ ప్రతి సమస్యను కమిటీలు, గ్రామపంచాయతీ చర్చించి గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతుతో గ్రామంలో మద్య నిషేధం ,త్రాగునీరు బాలవికాస ద్వారా, ప్రతి సంవత్సరం ఇంటి పన్నులు , కరెంట్ బిల్లులు చెల్లించిన తీరు ,బాల్య వివాహాల నివారణ ,బడి ఈడు పిల్లలందరూ బడికి వెళ్ళుటకు కృషి మొదలగు అంశాలలో సాధించిన ప్రగతిని , అభివృద్ధిని ప్ర ప్రథమంగా చేపట్టిన "అలనాటి సర్పంచి కూసం రాజమౌళి" గ్రామ ప్రజలను ఎలా ప్రగతి పథం వైపు మళ్లించారు, అందరిని ఏకతాటిపై ఎలా నడిపించారు వారికి గ్రామ ప్రజలు ఎలా సహకరించారు ఇదంతా గ్రామ ప్రజల ఐక్యతతో, సహకారంతోనే జరిగింది అనే విషయాలు తెలుపడం జరిగింది. ఈ గ్రామాన్ని సందర్శించిన తెలంగాణ "ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి ,భారత ప్రభుత్వ వాటర్ !! శానిటేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరమేశ్వరన్ అయ్యర్, దేశ ప్రధాని "మోడీ" గంగదేవి పల్లి ప్రజలు సాధించిన అభివృద్ధి అంశాలను " మన్ కీ బాత్, ఖీప్రజాప్రతినిధుల సదస్సు, బహిరంగ సభలో ప్రశంసించడం జరిగింది. ఈ గ్రామాభివృద్ధి అంశాలన్నియు ఖీజిల్లా ట్రైనింగ్ మేనేజర్ ఖీ " కూసం రాజమౌళి" వివరించడం జరిగింది .ఈ సమావేశంలో గంగదేవి పల్లె సర్పంచ : ఖీకూసం స్వరూప రమేష్ ఖీఉపసర్పంచ్: ప్రశాంత్ ఖీ మంచినీటి కమిటీ ముఖ్య సలహాదారు :కూసం లింగయ్య, డి టి యం వనపర్తి కరుణాకర్, కూసం రమేశ్ హాజరైనారు.

# నగరం లో రెపరెపలాడిన ఎర్ర జెండా

**పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది**

**ఎర్రజెండా వైపు ప్రజలు చూస్తున్నారు**

**నగరంలో సిపిఐ శత వార్షికోత్సవాల ర్యాలీ**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాసరావు**




**వరంగల్ సిటీ డిసెంబర్26 ప్రభాతవార్త**

పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపు ప్రజలు చూస్తున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస రావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్స వాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ భాషా మియా అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ కనుగొన్నాడని ఆ సిద్ధాంతమే ప్రపంచంలో దోపిడీ నుండి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని తెలిపారు.జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా,సోషలిజం ధ్యేయంగా,సామాజిక న్యాయం లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందన్నారు.దున్ని వాడికి భూమి సిద్ధాంతం తో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని గుర్తు చేశారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐ కి మాత్రమే ఉందన్నారు. అనంతరం వంద సంవత్సరాలు పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మేకల రవి జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్ పనాస ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ సంఫీు ఏలేందర్ కుమార్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ వార్త**

# వరంగల్ లో రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

**వరంగల్ సిటీ డిసెంబర్26 ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి జూడో పోటీలు వరంగల్ లోని కెమిస్ట్ భవన్ నందు నిర్వహించబడును అని తెలంగాణ జూడో అసోసియేషన్ అధ్యక్షులు భైరబోయిన కైలాష్ యాదవ్ తెలిపారు.రాష్ట్రస్థాయి జూడో లో పాల్గొనే క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు ఒరిజినల్ వెంట తీసుకొని రావాలని తెలిపారు.జూనియర్ విభాగంలో పాల్గొనే బాలబాలికలు (2006, 2007, 2008, 2009, 2010 !! 2011) సంవత్సరంలో జన్మించి ఉండాలన్నారు.జూనియర్ బాలురు55,60,66, 73,81,90,100,+100 కేజీలు.జూనియర్ బాలికలు44,48,52,57, 63,70,78+78 కేజీలు తప్పనిసరి. తెలంగాణ రాష్ట్ర జూనియర్ జూడో పోటీలు డిసెంబర్ నెల 27,28 తేదీలలో వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని కెమిస్ట్రీ భవన్ పోచమ్మ మైదాన్ నందు నిర్వహిస్తారు.క్రీడాకారులకు ఉచిత భోజనము,సర్టిఫికెట్లు, రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్ తో పాటు మంచి ప్రదర్శన అందించిన క్రీడాకారులకు బాలుర లకు ప్రతాపరుద్ర,బాలికలకు రాణి రుద్రమదేవి అవార్డులు అందించడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జనవరి 23 నుండి 26 తేదీల్లో నేతాజీ ఇండోర్ స్టేడియం కలకత్తా నందు జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు

**పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



పర్వతగిరి మండలంలోని అన్నారం పల్లవి మోడల్ స్కూల్లో 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు హాజరై ప్రారంభించానున్నారు. అన్నారం పల్లవి మోడల్ స్కూల్ వేదికగా పోటీలు డిసెంబర్ 30 నుండి జనవరి 1, 2026 వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ వారు తెలిపారు. ఇందులో 33 జిల్లాల నుండి ఎంపికైన జట్లు పాల్గొంటున్నాయి. క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీయడం, రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి చేయడం ఈ పోటీల లక్ష్యంగా వారు తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు

**పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన జనగం సృజన శ్రీనివాస్ కూతురు జనగం సిరి చందన నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలకు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, భూక్య శ్రీనివాస్, పిట్టల లోకేష్, సంపత్, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ సదస్సు కు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్

ఎడ్యుకేషన్ కేయు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 108 వ సదస్సు తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీలో ఈ నెల 27, 28, 29 తేదీలలో జరగనున్న సదస్సుకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అర్థశాస్త్రం ఇన్చార్జి విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ "రోల్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్ ఇన్ అగ్రికల్చర్ ఆక్టివిటీస్ ఆన్ ఎంపిరికల్ ఇన్వెస్టిగేషన్" అనే అంశం పైన పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ గత 16 సంవత్సరాలుగా కాకతీయ యూనివర్సిటీలో విద్యా బోధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సు లలో పాల్గొని పత్రాలు సమర్పించారు. డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ కు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. ఎం. రహమాన్ అభినందనలు తెలియజేశారు.

# అఖిలభారత సోషియాలజీ సదస్సుకు ఆచార్య అయిలయ్య

ఎడ్యుకేషన్ కేయు, డిసెంబర్ 26 ప్రభాతవార్త



:కాకతీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగానికి చెందిన ఆచార్య కుంట అయిలయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతిలోని ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలో ఈ నెల 28 నుంచి 30 వరకు జరగనున్న 50వ అఖిల భారత సోషియాలజీ సదస్సు లో పాల్గొననున్నారు. ఈ సదస్సులో నిర్వహించనున్న ఒక ముఖ్యమైన సెషన్‌కు ఆయన చైర్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా డాక్టర్ కుంట అయిలయ్య " ఏ స్టడీ ఆన్ ద రోల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ టీచర్స్ రిలేషన్స్ టు సోషల్ చేంజ్ " అనే పరిశోధనా పత్రం సదస్సులో సమర్పించనున్నారు. ఆచార్య కుంట ఐలయ్యను పలువురు బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# యూరియా స్లాట్ కోసం అష్టకష్టాలు



మర్రిగూడ డిసెంబర్ 26 ప్రభాతం

ాప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఇబ్బందిగా మారింది. యూరియా కొనుగోలుకు తప్పనిసరిగా స్లాట్ బుక్ చేయాలనే నిబంధనతో చాలా మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మర్రిగూడ మండలంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా కోసం వచ్చిన పలువురు రైతులకు స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో తెలియక అయోమయానికి గురయ్యారు. మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడంతో కొందరు రైతులు యూరియా పొందలేక వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకంగా వృద్ధ రైతులు, స్మార్ట్ ఫోన్ వినియోగం తెలియని అన్నదాతలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ పనులు అత్యవసరంగా ఉండగా, సాంకేతిక సమస్యల కారణంగా యూరియా అందక పంటలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, స్లాట్ బుకింగ్ విధానంపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. అవసరమైతే కేంద్రాల వద్ద సహాయక సిబ్బందిని ఏర్పాటు చేసి రైతులకు తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ సంతోష్

మర్రిగూడ డిసెంబర్ 26 ప్రభాత వా

ఎరుగండ్లపల్లి గ్రామం వివాహ వేడుకలో గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ సంతోష్ యాదవ్ ఆప్యాయంగా మాట్లాడి, వివాహ వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు

# ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బచ్చన్నపేట, డిసెంబర్26 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిందన్నారు. నేటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకొన్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని , అప్పటి నుంచి ఇప్పటి వరకు పేదల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేసిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. మండల కార్యదర్శి బంటు పాండు, దండుగల ఐలయ్య , బి .ప్రతాప్ రెడ్డి, రాపల్లి శాంతయ్య, మల్లం రమేష్, పొన్నబోయిన బాలరాజు, నారదాసు లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు



రఘునాథపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరం లోకి అడుగు పెట్టిన సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు,మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అదేవిదంగా మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ పార్టీ స్థానిక నాయకులు అంతా కలిసి సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, నాయకులు పసుల దానియల్, మడికంటి సోమన్న,తుడి శ్రీని వాస్,తుడి బిక్షపతి, రేణు బాబు, నాల్లపల్లి దానియెల్, ముప్పిడి ఎల్లయ్య, బిర్రు నాగేష్, సురుగు రమేష్, పండగ మల్లేష్, గండె వెంకటేశ్వర్లు, గుండె సుధాకర్, నాల్లాపల్లి దయాకర్, సుద్దాల శ్రీకాంత్,చాడా ఎల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కోన్నే సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



బచ్చన్నపేట, డిసెంబర్26 ప్రభాతవార్త

:దక్షిణపేట మండలం కోన్నే గ్రామ నూతన సర్పంచు కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్, వార్డ్ మెంబర్లను సిబ్బందిని సన్మానించిన గ్రామ వాస్తవ్యులు కోవురవు ఉప్పల్ రెడ్డి, వారితో పాటు ఉమ్మెత్తల అనంతరెడ్డి, వంచ కిష్టారెడ్డి, కొండి ఉప్పల్ రెడ్డి, చెరుకు కృష్ణారెడ్డి, వల్ల మైపాల్ రెడ్డి, వంచ నరసింహారెడ్డి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి ,ఎంటే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

జనగామ వార్త



# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

బచ్చన్నపేట, డిసెంబర్26 ప్రభాతవార్త :





ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని జనగామ జిల్లా డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బచ్చన్నపేట లో జరిగిన మండల శాఖ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించడానికి సన్నద్ధమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం హామీలు ఇస్తుందే తప్ప సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని, పిఆర్సి ప్రకటించి అమలుపరచాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మండల శాఖకు ఎన్నికలు నిర్వహించి ఈ క్రింది కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకైనట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా ఎస్. యాకస్వామి (జెడ్పిహెచ్ఎస్ కట్కూర్), ఉపాధ్యక్షులుగా బి. రాము (పిఎస్ కేశిరెడ్డిపల్లి), ఎం. శ్వేత (యూపిఎస్ బండనాగారం ) ప్రధాన కార్యదర్శిగా ఇ. శ్రీవాస్ రెడ్డి(పిఎస్ కట్కూర్), కార్యదర్శులుగా జి. నరేం దర్ ( జెడ్పిహెచ్ ఎస్ పడమటి కేశ్వాపూర్), ఆర్. రవళి (పిఎస్ కట్కూర్),ఎం. కమలాకర్(పిఎస్ బోనకొల్లూరు), ముజీబ్ (జెడ్పీహెచ్ఎస్ కేసిరెడ్డిపల్లి), జిల్లా కౌన్సిలర్స్ గా టి. వీణ( పిఎస్ కాశీనగర్ ),ఆడిట్ కమిటీ కన్వీనర్ గా జి దిలీప్ కుమార్ (జెడ్పిహెచ్ఎస్ కొన్నె), లను ఎన్నుకున్నారు.

# పరిషత్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

రఘునాథపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ సత్తా చాటాలని, పార్టీ కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని మాజీ ఎంపీపీ. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి వై. కుమార్ గౌడ్, మండల బిఆర్ఎస్ కన్వీనర్ ముసిపట్ల విజయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన మంగల్ బండ తండా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందడం జరిగిందని, అదే స్పూర్తితో రానున్న ఎన్నికల్లో పనిచేయాలని వారు కోరారు. రానున్న ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించాలని కోరారు. పార్టీ కార్యకర్తలంతా సమిష్టిగా ఉండి ముందుకెళ్లాలని కోరారు. ఐక్యత చాటేందుకు ప్రతి గ్రామంలో సమావేశాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బానోతు శారద, మాజీ ఎంపీటీసీ సభ్యులు గోపాల్ నాయక్, గ్రామ శాఖ ఇన్చార్జి బానోతు మోతిలాల్, సురేందర్ రెడ్డి, చందర్ స్వరూప, లకావత్ రాజు, గుగులోతు శీను, సంజీవ రవి, శీను, సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి, వీరన్న , భాస్కర్, పూల్ సింగ్.. కుమార్, నరసింహా, మూడు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబాలకు చేయూత

తరిగొప్పుల, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన బండ లక్ష్మి, మంచినీళ్ల చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. భాధిత కుటుంబాలకు రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బొగం అనూప్ ఆధ్వర్యంలో బుధవారం ఇరు కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. అనూప్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా కష్టం వస్తే యూత్ అసోసియేషన్ ముందుండి సహాయం చేయడం జరుగుతుందని , ఆపదలో ఉన్న కుటుంబాలను వీలు అయినంత వరకు సాయం చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అంకం రాజు, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు సవాలుగా మారిన సమస్యలు

## -గ్రామపంచాయతీల్లో నిధుల లేమి

నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని పల్లె ప్రగతే దేశ పురోగతని నాయకులు పేర్కొన్నప్పటికీ గ్రామపంచాయతీల్లో అభివృద్ధికి సరిపడ నిధులు లేకపోవడంతో ఇటీవల గెలుపొందిన సర్పంచ్‌లకు సమస్యలు సవాళుగా మారడంతో పాటు స్వాగతం పలికాయి. మండలంలోని మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా గత రెండున్నర సంవత్సరాల కాలం నుండి సర్పంచులు లేకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగింది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విడుదల చేయాల్సిన గ్రామపంచాయతీలకు నిధులు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురై పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పెను భారంగా మారింది. రోజు వారి ఉద్యోగులుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి నెలల తరబడి జీతం ఇవ్వలేని పరిస్థితిలో గ్రామ పంచాయతీలు ఉండటం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.



-సవాళుగా మారిన సమస్యలు....

ఇటీవల స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడంతో గెలుపొందిన సర్పంచ్‌లు ఇటీవల కొలువుదీరారు.బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు గ్రామాలలోని మౌలిక వసతులైన సమస్యలతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అంతర్గత రోడ్ల పటిష్టతకు సంబంధించిన సమస్యలు సవాలుగా మారి వారికి స్వాగతం పలికాయి.మరోవక్క పరిశుద్ధ్య కార్యక్రమాల సమస్య సైతం స్వాగతం పలికింది.గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి రావాల్సిన గ్రామపంచాయితీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం విధితమే.ఇది ఇలా ఉండగా కొత్తగా కొలువుదీరిన సర్పంచులకు గ్రామ పంచాయితీ నిధులకు సంబంధించిన సమస్యలు ఎదురైయ్యే విధంగా పంచాయితీలలో నిధులలేమి కొనసాగుతుంది.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయితీలకు సంబంధించిన నిధులను వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా విడుదల చేయడంతో పాటు సర్పంచులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడాలని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

-వేతనాల చెల్లింపు ఎలా...

గత నాలుగు నెలల నుండి గ్రామపంచాయితీలలో పని చేస్తున్న తాత్కలిక సిబ్బందికి జీతాలు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ చెప్పకనే వారి బాధలను చెప్పుకుంటున్నారు.దీంతో పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలతో పాటు ప్రస్తుతం జరుగుతున్న నెల జీతాలు(వేతనాలు) ఎలా చెల్లించాలని సర్పంచులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం వెంటనే నేరుగా గ్రామపంచాయితీలకు సంబంధించిన నిధులను విడుదల చేస్తేనే తప్ప గ్రామపంచాయితీల అభివృద్ధికి మనుగడ కొనసాగాలేని ప్రమాదంలో ఉన్నాయని పలువురు పేర్కొన్నారు.

# జనావాసాల నుండి రెడీమిక్స్ కర్మాగారాన్ని తొలగించాలి

## -కాంగ్రెస్ పార్టీ ధర్నా

నల్లబెల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త



జనావాసాల్లో అనుమతులు లేకుండా నిర్మించిన సిమెంట్ రెడీ మిక్స్ కర్మాగారాన్ని వెంటనే సంబంధిత శాఖ తొలగించాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ మాట్లాడుతూ.. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు ఈ రెడీ మిక్స్ కర్మాగారం వల్ల వచ్చే దూలి తో అనారోగ్యం పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఈ కర్మాగారం ఉండడంతో దేవాలయానికి వచ్చే భక్తులకు కర్మాగారం నుండి వచ్చే వ్యర్థమైన ధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. మరోవక్క చుట్టుపక్కల ఉన్న జనావాసాలకు సైతం ఈ రెడీమిక్స్ కర్మాగారం నుండి వచ్చే దూళి నుండి తీవ్ర అనారోగ్య ఇబ్బందులు ఎదురైనా పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించడం తోపాటు జనాభాసాల మధ్య ఉన్న రెడ్మిక్స్ సిమెంట్ కర్మాగారాన్ని తొలగించి అటు విద్యార్థుల ప్రాణాలు కాపాడడంతోపాటు ఇటు పరిసరాలు ఉన్న జనావాసాలకు అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కాంగ్రెస్ శ్రేణులను శాంతింప చేశారు అనంతరం గ్రామీణ సీఐ సాయి రమణ హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ దండు సునీల్. కోల లింగయ్య. మాసంపల్లి ప్రభాకర్. పరికి పవన్. పరికి త్యాగరాజు. బత్తిని హరీష్. గాజు బిక్షపతి. గాజుల రాజేందర్. కన్నబోయిన సురేష్.ఎద్దు నరేష్. పోడేటి కిషోర్.దండు సునీల్. నాగెల్లి సుమన్. కుక్కముడి నాగరాజు. పోడేటి భాస్కర్. పోడేటి పవన్. కిరణ్.మేకల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల దశగా సర్పంచులు

## -నేరుగా సమస్యలు తెలుసుకుంటున్న తీరు

నల్లబెల్లి,డిసెంబర్ 26,ప్రభాతవార్త



ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ప్రమాణస్వీకార అనంతరం గ్రామాలలోని అభివృద్ధి పనుల దశగా ముందుకు సాగుతున్నారు.గ్రామాలలోని నేరుగా సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు.మండలంలోని రుద్రగూడెం గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి గ్రామములోని వాడవాడన తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం అడుగులు వేస్తున్నారు.బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గత నెలరోజులుగా గ్రామములోని నల్లాల బావి సమీపంలో ఉన్న రెండు బోరు మోటర్లు పడైపోవడంతో గ్రామస్తులు నీటిఎద్దడి ఎదురుకొన్న పరిస్థితిని గమనించిన సర్పంచ్ వెంటనే బోరు మోటర్లను రిపేరు చేయించి త్రాగునీటి సమస్యను పరిష్కారించడంతో గ్రామస్తులు నూతన సర్పంచిని అభినందించారు.అదేవిధంగా గ్రామములోని నర్సరీ వద్ద ఉన్న బోరు గత కొంతకాలంగా పనిచేయకపోవడంతో ఆబోరు సైతం రిపేరు చేయించి నీటిఎద్దడిని నివారించారు.రుద్రగూడెం శివారైన చిన్నతండాలో రిపేరు చేయాల్సిన గేటును సరిచేయించి అక్కడి రైతులతో పాటు పాదచారులకు సౌకర్యం కల్పించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటిఒక్కటిగా నెరవేరుస్తూన్న నూతన సర్పంచ్ దంపతులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## శబరిమల ప్రసాదం ఎమ్మెల్యే దొంతికి అందజేత

నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త



అయ్యప్ప మండల దీక్షను పూర్తి చేసుకుని కేరళ పుణ్యక్షేత్రం శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దర్శించుకొని నర్సంపేటకు తిరిగి వచ్చిన నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ హన్మకొండలోని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని వారి స్వగృహంలో కలిసి శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదం తోపాటు అయ్యప్ప స్వామి డైరీని అందించారు.




## నర్సంపేట నుండి మేడారంకి ప్రత్యేక బస్సులు

నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర వెళ్లే భక్తుల కొరకు ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, భక్తులు అమ్మవార్ల గద్దెల వద్దకు బస్సులు వెళ్తాయని తెలియజేసారు. ఇట్టి సదావకాశాన్ని నర్సంపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రయాణికులు వినియోగించికోగలరని ఆమె కోరారు.

## అయ్యప్ప దేవాలయంలో 43వ మహా అన్నప్రసాద వితరణ



నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో 25వ మండల పూజ మహోత్సవంలో సిల్వర్ జుబ్లీ వేడుకలలో భాగంగా 43వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నా ప్రసాద బాధ్యులు గా ఇరుకుల్ల శ్రీలత శ్రీధర్ జన్మదిన సందర్భంగా వరంగల్, శింగిరకొండ రజిని మాధవ శంకర్ దంపతుల కూతురు సహన జన్మదినం, హేమత ఇండస్ట్రీస్ రాజుపేట, ఫర్టిలైజర్ అసోసియేషన్ నర్సంపేట జన్ను బాబు, శుభకార్య బ్యాండ్ బృందం గోనె పద్మ యువరాజ్, దొడ్డ కవిత విజయకుమార్, నెక్కొండ జంగాల మహేశ్వరి రాజ్ కుమార్ కొత్తూరు లు ఆలయం నుండి నూతన వస్త్రాలు ధరించి ఆలయ ప్రధాన అర్చకులు దేవిశ్ మిత్రా బృందం చే స్వామివారి పంచలోహ విగ్రహానికి పూజ నిర్వహణలో శిరస్సుపై స్వామివారి నైవేద్యం స్వీకరించి ఆలయం లో ప్రదక్షణ చేస్తూ పదినెట్టాంబడి పై జ్యోతులు వెలిగిస్తూ టెంకాయలు పుష్పాలు నైవేద్యం సమర్పిస్తూ మాలధర స్వాములకు భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కోశాధికారి దొడ్డ రవీందర్, పబ్బ రమేష్, మల్యాల రాజు, ప్రవీణ్ సైఫా, రవి, మాలే కనకయ్య, కుమారులు సతీష్, గురుస్వాములు, ఆలయ కమిటీ బృందం, మాలగల స్వాములు, మహిళలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతిలో ప్రతి కుటుంబానికి ఉచిత అవకాశం

నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త



శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ నేడు 27 డిసెంబర్ 2025 శనివారం రోజు 25వ మండల పూజ మహోత్సవాలలో సిల్వర్ జుబ్లీ వేడుకలు స్థల దాతలు అన్నదాతల సహకారంతో 44 రోజులు నిత్య అన్నదాన ప్రసాద వితరణ ముగింపు లో పూర్ణాహుతి హోమగుండ పూజ నిర్వహణలో ప్రతి గ్రామం తండాలు మండలాలలో నుండి మాలదార స్వాములు భక్తులు దంపతులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సనాతన ధర్మ హిందూ సాంప్రదాయాన్ని ఆచరిస్తూ ఆలయంలో అందరికీ ఉచితంగా పూజలో పాల్గొనే అవకాశం ఆలయ కమిటీ బృందం వారు కల్పించారు.

# గ్రామ సర్వాధికారాలు గ్రామ పంచాయతీకే

**విశేష అధికారాలు కల్పించిన నూతన పంచాయతీరాజ్ చట్టం**

మొగుళ్లపల్లి, డిసెంబర్26, ప్రభాత వార్త: గ్రామానికి సంబంధించి సర్వాధికారాలు పంచాయతీవే.గ్రామ పంచాయతీలో సర్పంచే సుప్రీం. గ్రామ సభల తీర్మానాలే శాసనాలు.73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పం చాయతీరాజ్ వ్యవస్థలో ఐదంచెల విధానం అమ ల్లోకి వచ్చింది. ఈ చట్టం గ్రామ పంచాయతీలకువిశేష అధికారాలను కట్టబెట్టింది. గ్రామంలో సౌకర్యాల కల్పన.గ్రామంలోని సమస్యల పరిష్కార వేదికగా పంచాయతీ కార్యాలయం ఉంటుంది. గ్రామ పంచాయతీ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు అత్యంత కీలకమైనవి. గ్రామంలోని రోడ్లు, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటుతో పాటు పలు సౌకర్యాల కల్పనకు సంబంధించిన అంశాలను సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశాలకు సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామా భివృద్ధి కోసం చేపట్టిన పనులు, ఖర్చులు, భవిష్యత్లో చేపట్టబోయే పనులు, పథకాలకు అయ్యే ఖర్చులు, ఆదాయ, వ్యయాలను ప్రజల దృష్టికి తీసుకు వచ్చేందుకు




గ్రామ సభను నిర్వహిస్తారు.ఈ సభలో చేసే తీర్మానాలను గ్రామ చట్టాలుగా పరిగణిస్తారు.సర్పంచ్ విధులు, బాధ్యతలుగ్రామ పంచాయతీ సమావేశాలు, గ్రామసభలకు సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు. సర్పంచ్ అందుబాటులో లేకపోతే ఉపసర్పంచ్ అధ్యక్షత వహిస్తారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామసభల తీర్మానాలతో జరిగే పనులను పర్యవేక్షి ంచడం.రోజువారి కార్యాలయ నిర్వహణ, ప్రభుత్వం ఆమోదించిన మేరకు నిధులు ఖర్చు చేసే అధికారం సర్పంచ్ ఉంటుంది.పంచాయతీ కార్యదర్శి కార్యకలాపాలపై సర్పంచ్ పరిపాలన పరమైన అధికారం ఉంటుంది.సర్పంచ్ గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధుల విడుదలకు చెక్ పవర్ కలిగి ఉంటాడు.ప్రభుత్వం సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించకపోతే అనగా, గ్రామ సభలు రెండు నెలలకు ఒకసారి గ్రామ సభ,అలాగే గ్రామ వార్డు సభ్యులతో గ్రామ పంచాయతి మీటింగ్ నెలకోసారి నిర్వహించక పోవడం, ఆదాయ, వ్యయాలపై ఆడిట్ చేయించక పోవడం, నిధుల దుర్వినియోగం జరిగిన ప్పుడు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన ప్పుడు, పంచాయతీ నిర్వహణకు అవసరమైన ఉన్న తాధికారుల ఆదేశాలను పట్టించుకోని పక్షంలో సర్పంచ్ పై చర్యలు తీసుకునే అధికారం కలెక్టర్ ఉంటుంది.సర్పంచ్ ఏదైనా కారణం చేత రాజీనామా చేయాల్సి వస్తే రాజీనామా పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చి పదవిలో నుంచి దిగిపోవాల్సి ఉంటుంది.ఏదైన కారణంతో సర్పంచ్ పదవి ఖాళీ అయితే 120 రోజుల్లోపు ఎన్నిక నిర్వహించి తిరిగి కొత్త సర్పంచ్ ను ఎన్నుకోవాల్సి ఉం టుంది. అప్పటి వరకు ఉపసర్పంచ్ బాధ్య తలు నిర్వర్తిస్తాడు.ప్రతినెలా రూ.6,500 వేతనం అందిస్తుంది.ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికయ్యే సర్పంచ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టే అధికారం సభ్యులకు ఉండదు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతుడి కుటుంబంను పరామర్శించిన కీర్తి రెడ్డి

మొగుళ్లపల్లి, డిసెంబర్26, ప్రభాత వార్త:



మండలం లోని బద్దంపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన బద్దం మల్లక్క కుటుంబాన్ని శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి గారు సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

**కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త ; కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల, టేకుమట్ల,మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను లెక్కచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు రూ 14 00 వేలకోట్లు, కరెంటు సరఫరా కు రూ 280 ఓట్లు , ఆర్టీసీకి రూ 400 కోట్లు ప్రతి నెల చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, రోడ్డు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజల సౌకర్యార్థం అనేక కార్యక్రమాలను, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్ రెడ్డి సుభిక్షమైన పరిపాలనను అందిస్తున్నట్లు చెప్పారు. ఈరోజు 8 మండలాలలో 570 మంది లబ్ధిదారులకు రూ 6 కోట్ల నిధులకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. చిట్యాల లో 69 మంది లబ్ధిదారులకు, మొగుళ్ళపల్లిలో 25 మంది లబ్ధిదారులకు, టేకుమట్లకు చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిరుపేద కుటుంబాలకు వరమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. సమావేశంలో మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, తహసిల్దారులు విజయలక్ష్మి, సునీత రెడ్డి, ఇమామ్ బాబా షేక్ , సర్పంచ్ తౌటం లక్ష్మి, మాజీ ఎంపీటీసీ లు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బెట అనిల్, సర్పంచులు నక్క భాస్కర్, కొడారి అశోక్, జంపయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, యూత్ మండల అధ్యక్షులు అల్ల కొండ కుమార్, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తోట గట్టయ్య, కిష్టయ్య, లక్ష్మణ్ గౌడ్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్

చిట్యాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన మారపల్లి సారయ్య ఇటీవల అనారోగ్యముతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ పరామర్శించి, ఓదార్చారు. అనంతరం 50 కే జీ బియ్యాన్ని అందించారు. సర్పంచ్ వెంట వార్డు సభ్యులు కాదాశి రాజు, రేణిగుంట్ల రంజిత్ , మోరే సతీష్, కట్ల సారయ్య, దూడపాక సమ్మయ్య, కాశి పాకరాజు, వాసాల భాస్కర్, ఉన్నారు.

## గోదాదేవి అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు

గార్ల,డిసెంబర్26,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గోదాదేవి, లక్ష్మి అమ్మవా ర్లకు సామూహికంగా మహిళలు, భక్తులు కుంకుమ పూజలు నిర్వహి ంచారు. ధనుర్మాసోత్స వాల్లో భాగంగా రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణచార్యులు, మంత్రోత్సరణల నడుమ పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పుల్లఖండం రాంబాబు-విశాలక్ష్మి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలో కూర్చున్నారు. పూలమాలతో వైభవంగా గోదాదేవి అమ్మవారిని అలంకరించి పూజ మండపంలోకి సన్నాయి మేళతాళాల నడుమ అమ్మవారిని వేయించేచారు. మహిళలు అధికంగా పాల్గొని సామూహిక లక్ష్మి సహస్రనామ లక్ష్మి అష్టోత్తర గోదా అష్టోత్తరాలతో బక్తి పరవశంతో కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు చందా నగేష్ గుప్తా సాహితి దంపతులు అమ్మవారికి నైవేద్యంగా పులిహోర ప్రసాదాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికై గ్రామీణ బ్యాంకు పథకాలు

చిట్యాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త:




మండలంలోని ఒడితల గ్రామపంచాయతీ లో ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహన కొరకై నాబార్డ్ ఆర్థిక అక్షరాస్యత నిధుల సహకారంతో ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ పర్యవేక్షణలో జాగృతి ఫౌండేషన్ విజయవాడ కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వీర్నాల కృష్ణ కళాజాత బృందం ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ 20 చెల్లిస్తే రూ 2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు.అలాగే జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ 436 చెల్లిస్తే జీవిత బీమా రెండు లక్షలు వర్తిస్తుందని పేర్కొన్నారు. జంధన్ ఖాతా ద్వారా జీరో అకౌంట్ ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పై చదువులకై ఎడ్యుకేషన్ లోన్ లు, కార్ , బైక్ లోన్, అగ్రికల్చరల్ లోన్ తీసుకున్నవారు సకాలంలో రెన్యువల్ చేయించుకున్నట్లయితే కేంద్రం నుండి మూడు శాతం రాయితి లభిస్తుందని తద్వారా పావలా వడ్డీకే రుణాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఏ లోనైనా అతి తక్కువ సమయంలోనే కంప్లీట్ చేసే విధానాన్ని మనకి అందుబాటులో బ్యాంకు మిత్ర ద్వారా బ్యాంకు సేవలు సకాలంలో జరుగుతుందని కళాజాత ద్వారా వివరించారు. ఆన్లైన్ మోసాలు, మీకు లాటరీ తగిలిందని మీ ఏటీఎం కార్డు కొత్తగా వచ్చిందని, మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఎకౌంటు నెంబర్ చెప్పమని ఫోన్ చేస్తే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తద్వారా మన అకౌంట్లో సొమ్ము కాజేసే అవకాశం ఉందని సైబర్ మోసాలు అరికట్టే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ బండి భగవాన్ గౌడ్ , ఉప సర్పంచ్ కాంపెల్లి శ్రీకాంత్ ,ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్, బ్యాంకు మిత్ర మేరుగు మహేందర్ ,టి జి బి ఫిల్డ్ ఆఫీసర్ కార్తీక్ , కళాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు ఎమ్మెల్యే సన్మానం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:** బయ్యారం మండలంలోని 29పంచాయతీలలో సుమారుగా 13గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాదించిందని గెలిచిన వారికి బాధ్యత పెరుగుతుందని, ఓడిన వారు ఆధైర్యపడకుండా తప్పిదాలు ఎక్కడ జరిగాయో పునసమీక్షించుకొని పార్టీని ముందుకు నడిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం క నకయ్య అన్నారు. శుక్రవారం సొసైటి మాజీ చైర్మన్ మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చి విజయం సాదించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కంగ్రెస్ పార్టీని మరింత విస్తరింపజేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పనిచేయాలని కార్యకర్తలకు, సర్పంచ్‌లకు సూచించారు. మండలంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఒకటి,రెండు పంచాయతీల్లో రెబల్ అభ్యర్థులకు ప్రచారం చేసి ఏదో గొప్ప విజయం సాదించామనుకుంటే పొరపాటని శత్రువులు



ఎప్పుడూ మన వెంటే ఉంటారని వారిని గమనిస్తూ ముందుకు సాగాలన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీల మద్దతు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఎక్కువ సర్పంచ్‌లను గెల్చుకోలేకపోయామో నాయకులు గుర్తుచేసుకోవాలన్నారు. ఇప్పటికైనా కార్యకర్తలు, నాయకుల మద్య సమన్వయం లేకుండా రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపొంది మండలాన్ని అభివృద్ధి పరుచుకోవాలని, పార్టీ తరుపున గెలిచిన మన ప్రజాప్రతినిదులు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని లేనియెడల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పదవులు అనుకున్నస్థాయిలో గెల్చుకోలేకపోయామని నిరుత్సాహాన్ని వ్యక్తం చేశారు. నాపైనే దుష్ప్రచారం చేస్తే మండల అభివృద్ధి ఎలా సాధ్యమని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర మౌలిక వసతులు కావాలంటే మన పార్టీ ఉంటేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, బాలాజీపేట సర్పంచ్ మాలోతు పార్వతి, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటపతి, నర్సయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**-కొత్తపేటలో పర్యటించిన ఎమ్మెల్యే:**

గంధంపల్లి-కొత్తపేట గ్రామ పంచాయతీని శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ గ్రామ పరిధిలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సంబందిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పేద ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్26,ప్రభాతవార్త:**



పేద ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ అని శనిగపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డులో వంగవీటి మోహనరంగ 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షకునిగా ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి సామాన్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రంగా పోరాట స్ఫూర్తి నాటి కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి నాంది పలికిందన్నారు. పేద ప్రజల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న క్రమంలో 1988లో భక్తుల ముసుగులో కొంతమంది వచ్చి పాశవికంగా హత్యచేశారన్నారు. ఉన్నత వర్గాల చేతిలో బలవుతున్న ప్రజల అభ్యున్నతి కోసమే బ్రతికిన రంగా ఎప్పటికి చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మగాని కృష్ణమూర్తి, రాములునాయక్, మురళి, బాలరాజు, కృష్ణ, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో సిపిఐ శతజయంతి ఉత్సవాలు

**గార్ల,డిసెంబర్26,ప్రభాతవార్త:**



భారతదేశంలో శ్రామిక పీడిత వర్గాల విముక్తి కోసం ఆవిర్భవంచిన సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం గార్లలో సిపిఐ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూసెంటర్‌లో సలగం నీలమ్మ జెండా ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో పోతుల నర్సింహారావు జెండా ఎగురవేశారు. అనంతరం కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ 1925డిసెంబర్ 26నుండి 28వరకు ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మహాసభ భారత కమ్యూనిస్టు పార్టీని లాంచనంగా ప్రారంభించారన్నారు. నాటి నుండి నేటి దాకా వందేళ్ల చరిత్రలో వేలాది ప్రజాపోరాటాల్లో తనదైన కీలకపాత్ర పోషిస్తున్న సిపిఐ పార్టీ లక్షలాది మందికి పోరాట ఫలాలను అందించిందన్నారు. శత వసంతాలు పూర్తిచేసుకున్న సిపిఐ పార్టీ ఎర్రజెండా మానవ మనుగడ ఉన్నంతకాలం ఉన్నత ఆశయాలతో రెపరెపలాడుతూనె ఉండాలని, పీడిత, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. రాగం రమేష్, జనార్ధన్, బిక్షమయ్య, లచ్చయ్య, పిచ్చయ్య, లోకేష్, వెంకటేష్, సురబి వెంకటేష్, సైదులు, సత్యనారాయణ, శివ, సదారంజన్, రాములు, దాదేమియ్య, పుల్లయ్య, యశ్వంత్, సర్వర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు ఊడుస్తూ పనులు చేయించిన సర్పంచ్

**బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:**



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బస్టాండ్ రోడ్డు 14వ వార్డులో గత కొంతకాలంగా రోడ్డుపై చెత్తచెదారం పేరుకపోవడంతో గ్రామ పంచాయతీలో నిధులు లేక చెత్తట్రాక్టర్ రావడంలేదని ఈ మేరకు నూతన పాలకవర్గం కొలువుదీరిన తర్వాత ప్రజాసమస్యలపై దృష్టిపెట్టినట్లు సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ తెలిపారు. శుక్రవారం స్వయంగా సర్పంచ్ గుగులోతు శాంతి, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమ, వార్డు సభ్యులు శాంత(బేబి) ప్రజల సమక్షంలో చెత్తను ఊడ్చి ట్రాక్టర్‌లో వేశారు. పాలకవర్గం చేస్తున్న పనులు చూసి ప్రజలు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, శ్రీనివాస్, శ్రీధర్, సతీష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో సిపిఐ శతజయంతి ఉత్సవాలు

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్26,ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మహబూబాబాద్‌లో శుక్రవారం ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వీరభవన్‌లో జిల్లా కార్యదర్శి బి.విజయసారథి జెండా ఆవిష్కరించారు. ఈ మేరకు వందలాది మంది ప్రజలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వమించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విజయసారథి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ప్రజల కోసం ఉద్యమిస్తుందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. ఈ దేశంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రజలకు మద్ధతుగా 100సంవత్సరాలు కలిగిన సిపిఐ ప్రజల కోసం రాబోవు కాలంలో ఉద్యమిస్తుందన్నారు. మోడీని గద్దె దింపే వరకు ప్రతినభూని కామ్రేడ్స్ అందరూ కందంతొక్కి పోరాడుతామని అన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో తెలంగాణ ఉద్యమం, జిల్లా ఉద్యమం, మున్సిపాలిటి సమస్యలపై అనునిత్యం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. జనవరి 18న ఖమ్మం జిల్లాకేంద్రంలో ఐదు లక్షల మందితో సిపిఐ 100సంవత్సరాల శతాబ్ధి సభ నిర్వహిస్తున్నామని 40దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, పాండురంగాచారి, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, రవి, వెలుగు శ్రావణ్, ఫాతిమా, లింగ్యానాయక్, ప్రవీణ్, రమేష్, అశోక్, చిరంజీవి, నారాయణ, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్‌నాయక్‌ను సన్మానించిన జాటోతు హుస్సేన్‌నాయక్

**బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట పంచాయతీకి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌ను జాతీయ ఎస్టికమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంధంపల్లి-కొత్తపేట గ్రామపంచాయతీకి వచ్చిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్‌ను ఘనంగా సత్కరించారు. గ్రామానికి రావాల్సిన కేంద్రప్రభుత్వ నిధులు విడుదల చేయించాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సురేష్, కృష్ణ, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## ఎర్రజెండాకు నిండా నూరేళ్లు

**-సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్**

**బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:**



సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి కళింగరెడ్డి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ 1925డిసెంబర్ 26నుండి 28వరకు ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మహాసభలో దాదాపుగా 500మంది ప్రజాప్రతినిధులు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీని లాంచనంగా ప్రారంభించారన్నారు. ఈ సభలోనే పార్టీ కేంద్ర కార్యాలయంల ముంబైలో ఉండాలని నిర్ణయించి సింగార వేలు అధ్యక్షునిగా, ఆజాద్ సాహిని ఉపాధ్యక్షునిగా, ఎస్వి ఘాటే, జానకిప్రసాద్, భాగారే హాట్‌లను ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. నాటి నుండి నేటి దాకా వందేళ్ల చరిత్రలో వేలాది ప్రజాపోరాటాల్లో తనదైన కీలకపాత్ర పోషిస్తున్న సిపిఐ పార్టీ లక్షలాది మందికి పోరాట ఫలాలను అందించిందన్నారు. శత వసంతాలు పూర్తిచేసుకున్న సిపిఐ పార్టీ ఎర్రజెండా మానవ మనుగడ ఉన్నంతకాలం ఉన్నత ఆశయాలతో రెపరెపలాడుతూనె ఉండాలని, పీడిత, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. గంగరబోయిన రాజు, నాదెండ్ల పద్మ, రాజు, కాంతి, రవి, నంద, పద్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీలకు పూడిక తీసిన సర్పంచ్

**గార్ల,డిసెంబర్26,ప్రభాతవార్త:**



మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ గంగావత్ రామ్‌సింగ్ నాయక్ స్వయంగా వార్డు సభ్యులు, కార్యదర్శి వెంకటేష్, సిబ్బందితో కలసి చెత్తచెదారంతో పేరుకపోయిన సైడ్‌డ్రైనేజిలకు పూడికతీసి శుభ్రం చేశారు. అనంతరం సిబ్బందితో సైడ్‌డ్రైనేజి కాలువలను శుభ్రం చేయించారు. దీంతో గ్రామంలోని పెద్దలు గ్రామస్థులు సర్పంచ్‌ను అభినందించారు. సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్, వార్డు సభ్యులు, కార్యదర్శి వెంకటేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలలు కన్నారు...కొలువులు కొట్టారు

### ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి న అన్నదమ్ములు..

ఐనవోలు,ప్రభాతవార్త

కలలు కన్నారు.. వాటిని సాకా రం చేసుకునే దిశగా రేయ్ని బవళ్ళు కష్టపడ్డారు.ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని అహర్నిశలు శ్రమించి ఎన్నో ఒ డిదుడుకులను ఎదుర్కొని ఆ ర్థిక స్థితిగతులను అధిగమించి నిరంతర సాధనతో తాము అ నుకున్న కొలువులను వారు సొంతం చేసుకున్నారు.ఒకే కు టుంబంలో అన్నదమ్ములు ఇద్ద రు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచారు.హనుమకొండ జిల్లా,ఐనవోలు మంలం,నందనం గ్రామానికి చెంది న జూలూరు సమ్మక్క లక్ష్మీ నా రాయణ దంపతులకు ముగ్గురు కుమారులు కలరు.తల్లి స మ్మక్క (సెర్ప్)లో వివో ఏగా ప ని చేస్తుంది.తండ్రి లక్ష్మి నారా యణ కల్లుగీత కార్మికుడు.వీరి కి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్ప టికీ ఉన్నత స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులుగా కన్న కొడుకును చూడాలనే కోరికను నెరవే ర్చుకున్నారు.తల్లిదండ్రుల కష్టా న్ని గుర్తించి బాల్యం నుండే చ దువులో ముందంజలో ఉంటూ పట్టుదలతో చదివారు.ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సంక ల్పంతో ముందుకు సాగి పోటీ పరీక్షలు రాసి సర్కార్ కొలువు లు కొట్టారు.ప్రైవేట్ లెక్చరర్ టు ప్రభుత్వ ఉద్యోగిగా....కృషి,వ ట్టు ద లతో సాధించే స త్తా ఉంటే విజయం మన చెంత చేరుతుందని నిరూపిస్తూ జూలూరు భరత్ కుమార్ ఒకపమ్మాకామునూర్ ఫాత్ ఫైండర్ ప్రై వేట్ కాలేజీలో లెక్చరర్ గా వి ద్యార్థులకు పాఠాలు బోధిస్తూ నే మరో పక్క పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగిగా త మ సత్తా చాటారు.ఇటీవల ఆర్ ఆర్బి సికింద్రాబాద్ జోన్ లో ఫా ర్మసిస్ట్ ఉద్యోగాల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 5వ ర్యాంక్ సాధించారు. రెండు విజయాలతోతమ్ముడు....జూలూరి భరత్ కుమార్ త మ్ముడు జూలూరి శివ తొలి ప్ర యత్నంలోనే గ్రూప్ 4 లో ఉత్త మ ప్రతిభ కనబరిచి ప్రస్తుతం రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ లో జూనియర్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూనే మరో వైపు పోటీ పరీక్షలకు ప్రణాళిక ప్రకారం చదివి మలిదాఫాలో ఇటీవల విడుదలైన గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాల్లో మరోసారి తమ సత్తా చాటి రాష్ట్ర స్థాయి లో 727 వ ర్యాంక్ సాధించి రా ష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ కార్యాలయంలో ఉద్యోగానికి ఎంపికయ్యారు.విద్యాభ్యాసం...నందనం గ్రామంలోనే అన్నద మ్ములు ఇద్దరు ప్రాథమిక అ భ్యాసం పూర్తి చేశారు.భరత్ కుమార్ తిశిళిరిది ప్రవేశ పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి పదవ త రగతిలో మంచి మార్కులతో వరంగల్ లో ఎం.ఫార్మసీ వరకు చేశారు.శివ కూడా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ త రగతి వరకు చదివి,జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీలో బీటెక్,ఉస్మానియా యూనివర్సి టీ కా లేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు.అనంతరం బంజారా హిల్స్ లోని తెలంగాణ స్టడీ స ర్కిల్ సహాయంతో పోటీ పరీ క్షలకు సిద్ధమై కొలువులు సా ధించారు.తల్లిదండ్రుల ప్రోత్సా హంతో...ఎన్నో ఒడిదుడుకులను ఎదు ర్కొని తల్లిదండ్రుల ప్రోత్సా హం తో పట్టుదలతో ముందుకు సా గి సర్కార్ కొలువులు సాధించడం ఆనందంగా ఉందని చె ప్పారు.భవిష్యత్తులో గ్రూపు వన్ ఉద్యోగం సాధించడమే తమ లక్ష్యం అన్నారు.ఒకే కుటుంబంలో అన్నదమ్ములు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు,గ్రామ సర్పంచ్ జె ట్టబోయిన రాజు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి నేటి తరం యువతకు ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు.





## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆరూరి

కాజీపేట్ డిసెంబర్26(ప్రభాతవార్త)



వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రామోజీ కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పాలబిందెల కూమార్ (డ్రైవర్ కూమార్) తండ్రి గారైన విరమల్లు ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను. ధైర్యం చెప్పిన ఆరూరి.

## దేవాదాయ శాఖ చట్ట సవరణ తక్షణమే చేయాలి

### అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ డిమాండ్

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:

దేవాదాయ శాఖ చట్ట సవరణ తక్షణమే చేయాలని అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం లో జరిగిన లో అర్చక ఉద్యోగుల జేఏసీ జిల్లా సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర విభజన తర్వాత పదో షెడ్యూల్ పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖ చట్ట సవరణ చేశారని కానీ తెలంగాణ దేవదాయ శాఖ చట్ట సవరణ చేసి అర్చక ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు 30!! కాంట్రిబ్యూషన్ తో 57 7 జీవో పరంగా ఏ విధంగా 121 జీవోను ఏర్పాటు చేశారని ఆయన ప్రశ్నించారు. 121 జీ ఓ రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. వచ్చే ఫిబ్రవరి మాసంలో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిని ఆహ్వానించి ఈ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తామని ఆయన వివరించారు. తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి ఆదేశాలను సైతం అధికారులు పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందన్నారు.




## మేడారంకు ప్రత్యేక బస్సులు

### వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్

డిసెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

మేడారం కు హనుమకొండ బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సులు నడుచున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని అన్నారు. ఈ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. మేడారం వెళ్లేవారు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే అమ్మవారి గద్దెల వరకు వెళ్లవచ్చని అన్నారు. మేడారం ప్రయాణించే మహిళలు మహాలక్ష్మి పథకం ఉపయోగించుకొని అమ్మవారిని దర్శించుకోవచ్చు అని అన్నారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయా ణించి ప్రమాదాన్ని గురికావద్దని, ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సురక్షిత ంగా క్షేమంగా గమ్యస్థానం చేరవచ్చని అన్నారు. మేడారం వెళ్లే బస్సుల వివరాలకు 7382425150 నంబర్ను సంప్రదించవలసినదిగా డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## టిజిఎస్ ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ తో జెఎసి నాయకుల భేటీ

### కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించిన జేఏసీ నాయకులు

డిసెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శుక్రవారం బస్సు భవన్లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఐపీఎస్ ని టిజిఎస్ ఆర్టీసి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్ లు కలిసి ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై పరిష్కారం కొరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 డిమాండ్లతో కూడిన అంశాలపై సుదీర్ఘంగా ఎండి గారితో చర్చించినట్లు తెలిపారు. వాటిలో 2017 వేతన సవరణకు చెందిన అలవెన్సులను పెంచి చెల్లించుటకు ఎండి సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే కారుణ్య నియామకాలను 3 సంవత్సరాల పాటు కన్సాలిడేటెడ్ పే కింద పని చేసే విధానాన్ని 2 సంవత్సరాలకు మారుస్తామని, 2021 వేతన సవరణను వీలైనంత త్వరలో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వీలైనంత త్వరగా చెల్లిస్తామని, మహాలక్ష్మి పథకంలో ప్రయాణిస్తున్న మహిళలకు స్మార్ట్ కార్డు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారన్నారు. మరియు కార్మికులపై పనిభారాలు తగ్గిస్తామని, జనం లేని రూట్లలో కిలోమీటర్లను తగ్గిస్తామని, కారుణ్య నియామకాల వయో పరిమితిని 44 సంవత్సరాలకు పెంచడానికి బోర్డు అనుమతి కోరుతామని తెలిపారన్నారు. యూనియన్ల పునరుద్ధరణ అంశం యాజమాన్యం పరిధిలో లేదని, ప్రభుత్వం అనుమతితో యూనియన్ల కార్యకలాపాలను అనుమతిస్తామని అన్నారు. తార్నాక హాస్పిటల్ లో పేషెంట్ తో వచ్చే అటెండెంట్స్ కి మోలిక సౌకర్యాలు కల్పిస్తామని, త్వరలో విశ్రాంతి భవనం నిర్మించి అందులో డైనింగ్ హాల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసి ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ ప్రైవేట్ వాహనాల రవాణాను అరికట్టేందుకు తగు చర్యలు చేపడతామన్నారు. అలాగే యాజమాన్యం పరిధిలో ఉన్న సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరించటానికి ప్రయత్నిస్తామని జెఎసి నాయకులకు హామీ ఇచ్చినందుకు మేనేజింగ్ డైరెక్టర్ కి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.కమలాకర్ గౌడ్, జె.రాఘవులు, బుద్ధ విశాల్, ఎం.ఎ.మజీద్, జి.రాములు, జి.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఓసి సింహ గర్జనను విజయవంతం చేయండి

### రాష్ట్ర అధ్యక్షుడు గోపు. జయపాల్ రెడ్డి .

హసన్ పర్తి , డిసెంబర్ 26, ప్రభాతవార్త. :

జాతీయ స్థాయిలో ఓసి లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్ లో సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మొదటి నుండి అగ్ర కుల పేదలకు అన్ని రంగాల్లో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, హక్కుల సాధనకై జనవరి 11 న ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ సభ ద్వారా ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ కాల పరిమితి 5 సంవత్సరాలకు పెంచాలని, ఈడబ్ల్యూఎస్ విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలని, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనే డిమాండ్లతో జనవరి 11న నిర్వహించే సభకు రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి, కమ్మ, వెలమ సోదరులు తరలిరావాలని జైపాల్ రెడ్డి కోరాడు. వీసం. సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ సన్నాహక సమావేశానికి, గోడ పత్రిక ఆవిష్కరణకు ఓసి జాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ. శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అర్జుల. కిషన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చకిలం. రాజేశ్వర్ రావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ఓసి కులాల ప్రతినిధులు సుధీర్, శంకర్, భీష్మనాథం, మాధవ శంకర్, శ్యామ్ సుందర్, చంద్ర శేఖర్, రవిందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్లారెడ్డి, మధుకర్ రెడ్డి, రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, సరోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,దేవేందర్ రెడ్డి, పార్థసారథి, కృష్ణమూర్తి, డాక్టర్ అజిత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శీతంపేట సర్పంచ్ మేక రమ్య భగవాన్ రెడ్డి,కేశవపూర్ సర్పంచ్ మోత్కుపల్లి శ్రీకాంత్ రెడ్డి ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించారు.



## ప్రజలతో మమేకమై పనులు చేయాలి

### బిఆర్ఎస్ సర్పంచ్‌లకు సన్మానం

*గూడూరు, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు తమ గ్రామాల్లో ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తద్వారా మంచి పేరు సంపాదించుకోవాలని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎండి కాసిం అన్నారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన 13 మంది సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను అభినందిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.



అధికారపార్టీ మద్దతుతో పోటీలో నిలిచిన అభ్యర్థులతో ధీటుగా పోరాడి స్వయంకృషితో విజయం సాధించిన బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఈ సందర్భంగా వారు అభినందించారు. పార్టీ అధినాయకత్వం సహకరిస్తే మండలంలో మరిన్ని సర్పంచ్‌లు గెలుచుకునే అవకాశం ఉండేదన్నారు. కొన్నిచోట్ల ఇతర పార్టీ మద్దతుదారులు తమ గెలుపుకోసం బిఆర్ఎస్ సహకారం పొందిన వారు బిఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో ఉన్న చోట సహకరించకపోవడం కూడా వారి ఓటమికి కారణంగా మారిందని, అంతమాత్రాన ఎవరు అధైర్యపడవద్దని, రానున్న మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని అన్నారు. పంచాయతి ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు ఎవరు కూడా అధికారపార్టీలు చూపే ప్రలోభాలకు లొంగి పార్టీ మారే ప్రయత్నాలకు పాల్పడవద్దన్నారు. సర్పంచ్‌లుగా తమకున్న అధికారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అభినందన సభకు హాజరైన బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లతో పాటు ఎండి రహీంపాషా, వేణుమాధవరెడ్డి, చీదురు వెంకన్న, కటార్‌సింగ్, నర్సింహనాయక్, బోడ ఎల్లయ్య, ఎదునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఇక ఎస్‌బిఐ సేవలు

### కొత్త బ్రాంచి ప్రారంభానికి ఏర్పాట్లు

*గూడూరు, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

గూడూరులో ఎట్టకేలకు మరో జాతీయ బ్యాంకు సేవలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు రెండు గ్రామీణ బ్యాంకులతో పాటు ఒక జాతీయ బ్యాంకు (యూనియన్‌బ్యాంక్) మాత్రమే గూడూరులో పని చేస్తున్నాయి. ఇందులో యూనియన్ బ్యాంకులో ఖాతాదారుల రద్దీ కారణంగా ఎదురవుతున్న ఇబ్బందికర పరిస్థితుల్లో ఇక్కడ ఏదైనా మరో జాతీయ బ్యాంకు ఉంటే బాగుండునన్న కోరిక ఈ ప్రాంతవాసుల్లో బలంగా ఉండేది. ఈ క్రమంలో ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు ఈ ప్రాంత ప్రజలు వినతిపత్రాలు కూడా అందజేసారు. ఉన్న ఒకే బ్యాంకులో ఖాతాదారులు పడుతున్న ఇబ్బందుల గురించి పత్రికల్లో కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. గూడూరులో మరో జాతీయ బ్యాంకు ఏర్పాటు గురించి ఈ ప్రాంతానికి చెందిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్ దృష్టికి కూడా తీసుకువెళ్లిన క్రమంలో ఇందుకు తనవంతు కృషి కూడా చేస్తానని హామీ ఇచ్చారు. వీటన్నింటి నేపథ్యంలో ఎట్టకేలకు గూడూరులో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) బ్రాంచ్‌ను మంజూరు చేసారు. బ్యాంకు నిర్వహణ కొరకు పట్టణంలోని నర్సంపేట రోడ్డులో ఉన్న భవనాన్ని కూడా అద్దెకు తీసుకొని అందులో బ్యాంకును నిర్వహించేందుకు అవసరమైన అన్ని పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. బ్యాంకు సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిసింది. మరి కొద్ది రోజుల్లోనే అధికారికంగా ఎస్‌బిఐ బ్రాంచిని ఓపెన్ చేసి తమ సేవలను ప్రారంభించే దిశగా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.




## నేడు త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు అంతరాయం

*గూడూరు, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

గూడూరులో శివారులోని వడ్డెరిగూడెంలో ఉన్న 132/33 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలోని గూడూరు, బొద్దుగొండ, అయోధ్యాపురం, తీగలవేణి 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధి గ్రామాల్లో ఈనెల 27న త్రిఫేస్ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఇంచార్జి ఎడి రాములునాయక్ తెలిపారు. మరమ్మతు పనుల నేపథ్యంలో ఆరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు త్రిఫేస్ సరఫరా ఉండదని, ఆ తర్వాత ఆ సరఫరా పునరుద్దరణ జరుగుతుందని, వ్యవసాయ వినియోగదారులు ఈ విశయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## కొత్తతండాలో బోరు మోటారు ఏర్పాటు

*గూడూరు, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

మండలంలోని నూతన గ్రామపంచాయతి హరిచంద్రుతండా శివారు



కొత్తతండా వాసులకు మంచినీటి అవసరాలను తీర్చే కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ బోడ సుమిత్రవీరన్ననాయక్ చేపట్టారు. తండాలో ఉన్న బోర్‌వెల్‌కు కొత్తగా మోటర్ బిగించి తండావాసులు బోర్ నీటిని వాడుకునే విధంగా ఏర్పాటు చేయగా శుక్రవారం సర్పంచ్ స్విచ్‌ఆన్ చేసి దానిని ఉపయోగంలోకి తెచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమిత్రవీరన్ననాయక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు తండావాసులకు ఇచ్చిన హామీని సర్పంచ్‌గా గెలిచి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆ మాటను ఈ విధంగా నిలబెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ బోడ రాజుతో పాటు పూల్‌సింగ్, ఈర్య, విజయ, దేవేందర్, రవి, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ

*గూడూరు, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

గూడూరులో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ శుక్రవారం పరామర్శించారు. చంద్రుగూడెంలో



శివరాత్రి కనకమ్మ, సదువాల ఎల్లమ్మ, గూడూరు ఎస్సీ కాలనీలో బోడ యాకయ్యలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గూడూరుకు చెందిన పులి నర్సయ్యగౌడ్ శుక్రవారం మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేసారు. ఆయన వెంట హెచ్చు శివ, మందుల ప్రవీణ్, దోమ ఉపేందర్, సతీష్, అనిల్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ఆరూరి

*కాజీపేట్ డిసెంబర్26(ప్రభాతవార్త)*

వర్ధన్నపేట మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చల.సాయన్న సతీమణి.లలిత గుండెపోటుతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను. పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు.




## పార్టీలకతీతంగా సేవలందించాలి

*గూడూరు, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

నూతనంగా ఎన్నికైన పంచాయతి పాలకవర్గం రాజకీయపార్టీలకు



అతీతంగా గ్రామాభివృద్ధికి కృషిచేయాలని, ప్రజలకు నిరంతర సేవలందించాలని మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు సంకెపల్లి రాంరెడ్డి కోరారు. మండలంలోని సీతానాగారం గ్రామపంచాయతి సర్పంచ్‌గా ఎన్నికైన భూక్య మంగీలాల్, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డిలను శుక్రవారం శాలువాలతో సన్మానించి అభినందించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి వేం విశేష కృషి

*కేసముద్రం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*

కేసముద్రం మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి సలహాదారు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కేసముద్రం సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తన 66 వ పుట్టినరోజు సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా



స్వయంగా హైదరాబాద్ లోని రోలింగ్ హిల్స్ లోని నివాసం లో కలిసిన సమ్మయ్య గౌడ్ ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మనవరాలు తో ఉన్న పెయింటింగును ఆయనకు బహుకరించారు. గత రెండు దశాబ్దాలుగా రేవంత్ రెడ్డి తో సన్నిహితంగా ఉంటూ రాజకీయంగా ఆయన ఎదుగుదలకు కృషి చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా చేసిన వేం నరేందర్ రెడ్డి ప్రస్తుతం సీఎం ముఖ్య సలహాదారుగా పనిచేస్తూ మహబూబాబాద్ నియోజకవర్గంతో పాటు కేసముద్రం మండల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధుల వరదను పారిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వేం నరేందర్ రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని సమ్మయ్య గౌడ్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా ముందంజ

**సాకర మవుతున్న పేదల కలలు**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నిరుపేద లకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పంతోప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా జిల్లా లో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇళ్ల ను వేగవంతం గా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రత్యేక శ్రద్ధ వహించడం తో నేడు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణం లో వివిద దశల్లో సాగుతున్నాయి. మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేస్తూ రాష్ట్ర స్థాయి లో జిల్లాను ప్రధమ స్థానం లో నిలబడేందుకు చేసిన కృషి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా షేక్ మాటల్లోనే....ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇళ్ల కల నెరవేర్చడం కోసం పక్క కార్యాచరణ తో ముందుకెళ్ళుతున్నామన్నారు. నిరుపేద లకు మాత్రమే లబ్ది చేకూరెలా అర్హులైన వారిని ఎంపిక చేయడం నుండి మెదలు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణ దశ లోకి వచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను తూ. చ తప్పకుండ అమలు తీశామని కలెక్టర్ తెలిపారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి పలుమార్లు రివ్యూ లు చేయడం తో పాటు లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యల వల్ల నేడు రాష్ట్ర స్థాయి లో గ్రౌండింగ్ లో జిల్లా ప్రధమ స్థానం లో నిలబడిందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేయడం తో పాటు పథకం ప్రారంభించినప్పటి నుండి మండల స్పెషల్ అధికారులను, తహసీల్దార్ లను, సంబంధిత శాఖ అధికారులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన కు పంపడం వల్ల మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు వేగవంత మయ్యాయాన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టడానికి, ఇందిరమ్మ కమిటీల సహకారం కూడా దోహద పడిందని తెలిపారు. జిల్లాల్లో రెండు విడతల్లో 5834 ఇళ్ళుమంజూరు కాగాఇప్పటివరకు 5206 ఇళ్ళు నిర్మాణ దశ లో ఉండగా 33 ఇళ్ళు పూర్తి అయ్యాయని తెలిపారు. 4499 మంది లబ్ధిదారులకు వివిధ దశల వారీగా డబ్బులు పడ్డాయన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతీ సంక్షేమ పథకం ప్రతీ గడప కు చేరేలా పక్క కార్యాచరణ రూపొందిస్తూ వివిధ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయడంతో పాటు క్షేత్ర స్థాయి లో కూడా పక్కాగా అమలు అయ్యేందుకు నిరంతర పర్యవేక్షణ మూల కారణమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.

## డివైఎఫ్ఐ, రెడ్‌స్టార్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతుల దహనం

గార్ల,డిసెంబర్26,ప్రభాతవార్త:

అంటరాని తనంకు కారణమైన మనస్మృతి గ్రంథాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దహనం చేసిన దినోత్సవం సందర్భంగా మండలంలోని పినిరెడ్డిగూడెంలో డివైఎఫ్, రెడ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం మనుస్మృతి ప్రతులను దహనం చేసినట్లు డివైఎఫ్ ఖమ్మం జిల్లా మాజీ నాయకులు మందుల ఉపేందర్, మండల అధ్యక్షుడు కొండయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్లు దాటినా నేటికి దేశంలో మనస్మృతి రాజ్యమేలుతుందని నేడు దేశాన్ని పాలిస్తున్న మనువు వారసులు రాజ్యాంగాన్ని మార్చి తిరిగి మనువు శాసనాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారని ఇది అత్యంత ప్రమాధకరమైందన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోండల్‌రావు, ప్రణయ్‌కృష్ణ, నరేష్, రణధీర్, వెంకటేష్, రాంబాబు, శ్రీకాంత్, సాయి, నాగమణి, మౌనిక, స్వరూప, సువర్ణ, బుజ్జి, సాయి, యూత్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్

పర్వతగిరి,డిసెంబర్ 26,ప్రభాతవార్త




మండలంలోని మోత్య తండా సర్పంచ్ నరేష్ స్థానిక ఎస్సై బి ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా ఎన్నుకోబడ్డ ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా నరేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత నడుమ సర్పంచ్ ఎలక్షన్లు నిర్వహించినందుకు గాను స్థానిక సీఐ రాజగోపాల్ కు మరియు ఎస్సై ప్రవీణ్ పోలీసు సిబ్బందికి మోత్య తండా తరఫున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,మాజీ సర్పంచ్ వార్డు మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:

శుక్రవారం రోజు సంఘ వెంకట్రాజ్యం గారి ఆధ్వర్యంలో హనంకొండ లో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు హన్మకొండ వారి స్వగృహంలో జరపడం జరిగింది ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు హాజరై బర్తుడే కేకును కట్‌చేసారు ఈ జన్మదిన వేడుకల్లో ఐయన్‌టియుసి జిల్లా అద్యక్షులు కూర వెంకట్, పిల్లి సాంబశివరావు డాక్టర్ మార్క విజయ్ ,తోట వెంకన్న , రేవూరి రణధీర్‌రెడ్డి బుచ్చిరెడ్డి ,పంజాల జ్ఞానేశ్వర్ ,దబ్బట రమేశ్, కీర్తి జయంత్, జంట దేవేందర్ రెడ్డి,ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.



# జనగామ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

**సిబ్బంది బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలి ఏఎస్పి పండరీ చేతన్ నితిన్**

జనగామ టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



జనగామ పోలీసు స్టేషన్ ను ఏ.ఎస్.పి పండరీ చేతన్ నితిన్ వార్షిక తనిఖీ లో భాగంగా శుక్రవారం తనిఖీ నిర్వహించారు.వార్షిక తనిఖీ లో భాగంగా ఏ ఎస్ పి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కిట్, మెయింటెనెన్స్, నీట్ టర్న్అౌట్, విధి నిర్వహణలో క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యాలను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, కేసు డైరీలు, సి డి ఫైళ్లు, వివిధ రిజిస్టర్లు ఇతర అధికారిక దస్తావేజులను తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో ఏ ఎస్ పి కేసుల నమోదు విధానం, పెండింగ్ కేసుల స్థితిగతులు, దర్యాప్తు పురోగతి, రికార్డుల అప్డేట్ విధానం, స్టేషన్ పరిశుభ్రత, అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా సమయపాలనతో దర్యాప్తు పూర్తిచేయాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు.అదేవిధంగా ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదు దారులకు సకాలంలో న్యాయం అందేలా చూడాలని, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, ప్రజా శాంతిభద్రతలు లా అండ్ ఆర్డర్ అంశాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్ పి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.వార్షిక తనిఖీ ముగింపులో పోలీసుస్టేషన్ మొత్తం పనితీరుపై ఏ ఎస్ పి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత సమర్థ వంతంగా, బాధ్యతాయుతంగా పని చేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని ప్రోత్సహించారు.

# మానుకోటలో విసురుతున్న చలి పంజా

**-పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**-గజ గజ వణుకుతున్న ప్రజలు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో గత వారం రోజుల నుండి ప్రజలపై చలి పంజా విసురుతుంది. రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు గజ గజ వణుకుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఇదే తరహా ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో చలితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 10,11 గంటల వరకు కూడా చలి తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు ఎవరు బయటకు రాని పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, వృద్దులు బయటకు రావోద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఒక్కదగ్గర చేరి చలిమంటలు వేసుకొని చలి నుండి కొంతమేర ఉపశమనం కలుగుతున్నారు. అదేవిధంగా చలికాగే ముందు చలి తగులకుండా వేసుకొనే బట్టలను జాగ్రత్తగా చూసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇదే తరహా మరికొద్ది రోజులు ఉండవచ్చని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాదులు ఉన్న వారు చలిలో ప్రయాణాలు చేయవద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఈ శీతాకాలం సమయంలో చల్లని పానియాలు, ఐస్‌క్రీమ్స్ తీసుకొవద్దని, ఎక్కువగా ఫ్రిజ్‌లో దాచిపెట్టిన పదార్థాలను ఉపయోగించరాదని పలువు రు సూచిస్తున్నారు. చల్లని పదార్థాలు తీసుకోవడం ద్వారా జలుబు, గొంతునొప్పి, సైనస్ సమస్యలు వస్తాయని నిపుణులు సూచిస్తు న్నారు. శీతాకాంలో జలుబు, దగ్గు, జ్వరం వస్తే పాలు, పెరుగుకు దూరంగా ఉండాలని తప్పనిసరిగా తీసుకోవాలంటే అందులో కాస్తా పసుపు, మిరియాల పొడి కలిపి తీసుకోవాలంటున్నారు. శీతాకాలంలో కిటికీలు, తలుపులు పూర్తిగా మూసి వేసి ఉంచవద్దని, మూసేస్తే గదిలో గాలి తగ్గి బ్యాక్టీరియా, వైరస్ వెంటనే వ్యాప్తి చెందుతుందని చాలా వరకు స్వచ్ఛమైన గాలి వచ్చేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.